

16వ పేజీలో...

## వైద్యంలో మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా ఖమ్మం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 01, జూలై 2024 16 పేజీలు





## అశ్వారావుపేట ఎస్సై..

# మాయం?

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీరాముల.శ్రీనివాస్ మాయమయ్యారు. ఏం జరిగిందో తెలియదు గానీ.,ఆదివారం ఉదయం 10గంటల సమయంలో తన సర్వీస్ మొబైల్‌ని సిఐ జితేందర్‌రెడ్డికి సరెండర్ చేసినట్లు సమాచారం. ఆ మరుక్షణం నుంచి ఎస్ఐ జాడ లేదు. సర్వీస్ రివాల్వర్ ఇంటివద్దనే ఉండటం గమనార్హం. కాగా ఈ విషయం ఆదివారం బాగా పొద్దుపోయాక గానీ బయటకు పొక్కలేదు. ఆయన ఆఖరి మొబైల్ సిగ్నల్ పాల్వంచ వెంకటేశ్వరస్వామి గుడి వద్ద కట్ అయినట్లు చెబుతున్నారు. రాష్ట్ర డిజిపి నేతృత్వంలో పోలీస్ యంత్రాంగం శ్రీనివాస్ జాడకోసం జల్లెడ పడుతున్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో

ఆదివారం ఉదయం నుంచి కనిపించుటలేదు

డిజిపి నాయకత్వంలో గాలింపు చర్యలు

సర్వీస్ రివాల్వర్ ఇంట్లోనే వదిలేశారు

ఆఖరి మొబైల్ సిగ్నల్ పాల్వంచ వద్ద

సిసి పుటేజ్‌లు పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు

ఆందోళనలో పోలీస్ శాఖ

2వ పేజీలో...

### అదృశ్యమైన యస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నం

అదృశ్యమైన యస్ ఐ శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నం చేశారు. గడ్డి మందు సేవించడంతో ఆయన పరిస్థితి ఆందోళన కరం గా ఉన్నట్లు తెలిసింది. మెహబూబబాద్ లోని ఒక ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు




16 లో..

## ఎన్నికల ఖర్చుల వివరాలు తక్షణమే తెలియజేయండి

అభ్యర్థులు తుది అకౌంట్స్‌ను అందజేయండి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేస్

ఖమ్మం, జూన్ 30,ప్రభాతవార్త : ఇటీవలి పార్లమెంట్ సాధారణ ఎన్నికలు 2024లో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోటీ చేసిన అభ్యర్థులు తుది అకౌంట్స్‌ను వ్యయ పరిశీలకులకు అందజేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంట్ సాధారణ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర్ నంద్ మిశ్రాలతో కలిసి ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మంది రంలో పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై వివిధ పార్టీల అభ్యర్దులు, ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## నకిలీ నోట్లు ముద్రించడం లేదు

-మావోయిస్టు సౌత్ బస్తర్ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత

16వ పేజీలో...








2వ పేజీలో...

## మిల్లర్ల దొంగాట...?

సిఎంఆర్ ధాన్యం నిల్వలు ఉన్నాయా...!

పక్క జిల్లాలో బయటపడ్డ మిల్లర్ల కుంభకోణం

మన జిల్లాలో నిల్వలు భద్రమేనా

16వ పేజీలో...




## బొగ్గు బ్లాకుల వేలంపై ఐదు నుంచి ఆందోళనలు

ప్రత్యామ్నాయ శక్తిగా సిపిఐ

ఎదిగేలా కృషి చేస్తాం

తెలంగాణ ప్రజల్లో కమ్యూనిస్టు భావజాలం ఉంది

: కూనంనేని




## అశ్వారావుపేట ఎస్ఐ మాయం ?

(మొదటి పేజీ తరువాయి..)

రహదారుల మీద గల సిసి ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కావడంతో సిబ్బంది ప్రతిష్టాత్మకంగా తీసుకుని సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ఎస్ఐ తనవద్దనున్న ప్రైవేటు మొబైల్స్ కూడా స్విచ్ఛాఫ్‌లో ఉన్నాయి. అశ్వారావుపేట-దమ్మపేట స్టేషన్లకు చెందిన కానిస్టేబుళ్లు స్థానికంగా ఆరాతీస్తున్నారు. కనిపించకుండా పోయిన ఎస్ఐ తన కుటుంబంతో అశ్వారావుపేట పోలీస్ క్వార్టర్‌లోనే నివాసముంటున్నారు.

తాజా పర్యవసానంతో ఆయన శ్రీమతి కూడా ఆందోళన పడుతున్నారు. ఆయన ప్రత్యక్షమైతే తప్ప నిజాలేంటో తెలిసే అవకాశం లేదు.

# మిల్లర్ల దొంగాట...?


**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

సిఎంఆర్ ధాన్యం విషయంలో కొంత మంది మిల్లర్లు అధికారుల కన్నుగప్పి దొడ్డిదారిన అమ్మేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని మిల్లులకు సామర్ధ్యానికి మించి పౌర సరఫరాల అధికారులు ధాన్యాన్నికేటాయించడం కూడా విమర్శలు ఉన్నాయి. 2022 సంవత్సరంలో కేటాయించిన ధాన్యం పూర్తిగా బియ్యం ఆడించి ప్రభుత్వానికి అప్పజెప్పని మిల్లర్లు జిల్లాలో అనేకమంది ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఆయా మిల్లర్ల వద్ద అప్పట్లో కేటాయించిన ధాన్యం నిల్వలు ఉన్నాయా... గుట్టుగా అమ్మేసుకున్నారా...? అనే విషయంపై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సి ఉంది. కానీ సంబంధిత శాఖ పూర్తిస్థాయిలో తనిఖీలు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి... ఖమ్మం జిల్లా అయిన మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో గత మూడు రోజుల క్రితం మూడు మిల్లులపై విజిలెన్స్ టాస్క్‌ఫోర్స్ బృందాలు దాడులు చేస్తే 11వేల 379 టన్నుల ధాన్యం మాయమైనట్లు తేలింది. ఆ ధాన్యం విలువ రూ.30కోట్ల 38లక్షలుగా నిర్ణయించారు.

సిఎంఆర్ ధాన్యం విషయంలో మిల్లర్లు కొంత మంది అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా 2022,2023 ధాన్యం నిల్వలు ఉండాల్సిన మిల్లుల్లో ఆ నిల్వలు ఉన్నాయా లేవా అనే విషయంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ సంవత్సరానికి సంబంధించి రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లకు బియ్యం ఆడించేందుకు కేటాయించినప్పటికి అవిపూర్తి స్థాయిలో బియ్యం ఆడించి ప్రభుత్వానికి అప్పజెప్పలేదని అదే సందర్భంలో అప్పుడు కేటాయించిన ధాన్యం నిల్వలు కూడా అనేక మిల్లుల్లో మాయమైయ్యాయని ఆరోపణలు ఉన్నాయి.దీనిపై పౌరసరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు జరిపితే నిజాలు బయటకు వస్తాయని కొందరు అంటున్నారు. పౌర సరఫరాల శాఖలోని అధికారులు ఈ ధాన్యం నిల్వల పట్ల నిత్యం పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. పక్క జిల్లా అయిన మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలంలో 3మిల్లులపై విజిలెన్స్ దాడులు నిర్వహించి అప్పటి ధాన్యం నిల్వలు కోసం తనిఖీలు చేయగా 3మిల్లుల్లో కలిపి 11వేల379 టన్నుల ధాన్యం మాయమైంది. మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యానికి సంబంధించి ప్రభుత్వానికి బియ్యం అప్పజెప్పాలి. లేదా బియ్యం ఆడించకపోతే ధాన్యం నిల్వలైనా ఆ మిల్లరు వద్ద ఉండాలి. ఆ నిల్వలు ఉన్నాయా లేవా అనే విషయాన్ని అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి నిర్ధారించాల్సిన అవసరం ఉంది. ఆయా మిల్లుల్లో నిల్వలు కనిపించకపోవడంతో మిల్లర్ల అక్రమం వెలుగు చూసింది. మాయమైన ధాన్యం విలువ రూ.30కోట్ల38లక్షలుగా నిర్ధారించి సదరు మిల్లు యజమానులపై కేసులు నమోదు చేశారు. నిత్యం పర్యవేక్షించాల్సిన పౌరసరఫరాల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి పర్యవేక్షిస్తే మిల్లర్లు ఈ విధంగా సిఎంఆర్ ధాన్యాన్ని దొంగచాటుగా విక్రయించుకునే అవకాశం దొరికేది కాదు.

ఖమ్మం జిల్లాలో కూడా ఇటువంటి మిల్లర్లు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2022,2023 సంవత్సరంలో ఇచ్చిన ధాన్యం ఆడించని మిల్లులపై విజిలెన్స్ దాడులు నిర్వహిస్తే అక్రమాల చిట్టా బయటకు వస్తుందని పలువురు అంటున్నారు.

దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి సిఎంఆర్ ధాన్యం నిల్వలపై విస్తృత తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.





## వానాకాలం.. జబ్బులతో జాగ్రత్త..!

**కరకగూడెం,ప్రభాతవార్త:**

వర్షాకాలంలో డెంగీ, నిమోనియా, మలేరియా, వాంతులు విరోచనాలు, కామెర్లు వంటి ఎన్నో జబ్బులు విజృంభిస్తుంటాయి.చాలా వరకు ఇవి మాములుగా తగ్గిపోయే సీజనల్ వ్యాధులే.అయినప్పటికీ కొందరికి ప్రమాదకరంగానూ మారవచ్చు మధుమేహం,అధిక రక్తపోటు వంటి జబ్బులతో బాధపడే వారికి,వృద్ధులకు,పిల్లలకు,గర్భిణులకు కొన్నిసార్లు ప్రాణాంతకంగానూ పరిణమించవచ్చు,కాబట్టి వానాకాలంలో దోమలు,విజృంభణ,బెడద నుంచి బయట పడటానికి వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత చాలా అవసరం,కనీస జాగ్రత్తలు తప్పనిసరి ఈ కాలంలో వాతావరణం మారడమే కాదు కలుషితమైయ్యే నీరు,ముసురుకొచ్చే దోమల దండుతో వచ్చే జబ్బులు చాలా ఎక్కువ పైగా అప్పటికే ఉన్నకొన్ని జబ్బులు తీవ్రం కావచ్చు ఈ కాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లను నిర్లక్షం చేసి.సరైన చికిత్స తీసుకోక పోతే తీవ్రమయ్యే ప్రమాదం ఉందని గమనించాలి..రోజుల తరబడి విరామం లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వరద నీటి ద్వారా నీటి వనరులు కలుషితమవుతాయి.డ్రైనేజీ వ్యవస్థ స్తంభించడంతో మురుగు నీటిలో దోమలు పెరుగుతాయి..త్రాగు నీరు కలుషితమవుతుంది.వర్షాకాలం ప్రవేశిస్తున్న తరుణంలో ఇలాంటి పరిణామాలు పరిపాటే ఈ కాలంలో ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖలను అప్రమత్తపర్చాల్సి ఉంది.ఎందుకంటే ఆ కలుషితమైన నీరు తాగడం,దోమలు విజృంభించిన వాతావరణ పరిస్థితుల మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కొక్కసారి గూడాలకు గుడాలే డెంగీ ఫీవర్,గ్రామాలకు గ్రామాలే వ్యాధులతో మంచం పట్టిన రోజులు చాలానే ఉన్నాయి.ఇవి జిల్లా కేంద్రాలకు దూరంగా ఉండటంతో నాణ్యమైన వైద్యసేవలు సత్వరమే అందించడం కష్టం ముందస్తు జాగ్రత్త చర్యలే తక్షణ రక్షణ..

**దోమలను లార్వా దశలోనే గుర్తించాలి..**

మురుగునీరు నిల్వఉండి దోమలు ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి కీటక నాశనాలను ప్రయోగిస్తే లార్వా దశలోనే దోమల వ్యాప్తి అరికట్టవచ్చు.దోమల లార్వా నిర్దిష్టంగా ఎక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటి విస్తరణకు విరుగుడు చేయవచ్చు తద్వారా మలేరియా,డెంగీ,వ్యాధులను అరికట్టవచ్చు.దాని ద్వారా అనేక ఇబ్బందులకు కారణమైన దోమలను నిర్మూలించుకొని, సీజనల్,జబ్బులు తీవ్రమైన వ్యాధులకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనం నిర్మించుకోవచ్చు,ఇది ఒక్క రాత్రికి రాత్రే జరిగే ప్రక్రియ కాకపోయినప్పటికీ చిత్త శుద్ధితో చేస్తేమాత్రం దోమల నిర్మూలన సాధ్యమే...



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వవనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## అలరించిన నా పాట పంచామృతం - బాలుశృతి గీతాంజలి



**ఖమ్మం కల్చరల్, జూన్ 30, ప్రభాతవార్త:**

స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆదివారం గాన గాంధర్వుల్యు డాక్టర్ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం 78వ జయంతి ఉత్సవ సందర్భంగా నా పాట పంచామృతం బాలు స్మృతి గీతాంజలి కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది. మొగిలి ఎంటర్‌టైన్‌మెంట్ మొగిలి గుణకర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బాలుకు ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభాధ్యక్షులుగా సుధా, మాధవరావు ముఖ్య అతిథిగా సంఘ సేవకులు అన్నం శ్రీనివాసరావు కార్యక్రమంలో కన్వీనర్ శేషు కొత్తపల్లి కో-కన్వీనర్ ముత్త మాల ప్రసాద్, జిల్లేపల్లి రమేష్, ఆర్గనైజర్ నాగసాయి, యాంకర్ గాయని పుసులూరి శ్రీలత, నేపధ్య గాయకులు అల్లి శంకర్, కావేరి రామారావు కీర్తి, క్రాంతి లక్ష్మణ్ సత్యానందం పాల్గొని బాలుగారి వివిధ రకాల పాటలను పాడి శ్రోతలను మంత్ర ముగ్దులను చేశారు. వర్షా ప్రభావం ఉన్నప్పటికి ప్రేక్షకులు కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరైనారు. వేటగాడు, జస్టిస్‌చౌదరి, నీతొలిచూపులోనే, చినుకులారా, జగదేకవీరుడు అతిలోక సుందరి, మర్యాదరామన్న, స్వప్న సినిమాలోని అంకితం నీకే అంకితం మాటేరాని చిన్నదాని కళ్ల పలికే ఊసులు పాటలు మాత్రమే రాకుండా అనేక పాటలు రాత్రి పొద్దుపోయే వరకు కార్యక్రమం నడిచింది. బాలసుబ్రహ్మణ్యం మన తెలుగుపాటలతో మాత్రమే కాకుండా ఇతర బాషల్లో కూడా తన పాటలు పాడి అలరించారు. వాటిలో హిందీ, పాటలు కూడా ప్రసిద్ది చెందినవి ఉన్నాయి.

## గోవుల రక్షకులకు సన్మానం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**



భద్రాద్రి గో సంరక్షణ సమితి ఆధ్వర్యంలో భద్రాచలంలోని అంబాసత్రంలో ఆదివారం గోరక్షకుల సమ్మేళన కార్యక్రమం జరిగింది. గోరక్షణలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అర్ధరాత్రి కూడా గోరక్షణలో పాల్గొంటున్న ఏకే నాయుడుతో పాటు మరికొందరిని భద్రాద్రి గోరక్షణ సమితి తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విశేష సంపర్కాయం బజరంగ్దల్ కార్యకర్తలు, గో ప్రేమికులు పాల్గొన్నారు.

## తమ కుమార్తెను అల్లుడే హత్య చేసాడంటూ

# పోలీసు స్టేషన్ ముందు ఆందోళన

### -న్యాయం చేయాలని మృతురాలు తల్లిదండ్రులు, బంధువులు డిమాండ్

*నేలకొండపల్లి, జూన్ 30 ప్రభాతవార్త:*

తమ కుమార్తెను అల్లుడు అవినాష్ కొట్టి చంపాడని ఆరోపిస్తూ మృతురాలు జిల్లపల్లి విజయ తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తూ ఆదివారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్ ముందు ఆంధోళన చేపట్టారు. భార్య విజయను భర్త అవినాష్ హత్య చేసి ఏమి తెలియనట్లు ప్రభుత్వ హస్పిట్ లోని మార్చురీకి తీసువచ్చారని వారు ఆరోపించారు. ఇందుకు సంభందించి మృతురాలు విజయ తల్లిదండ్రులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి మండలం లోని సదాశివపురం గ్రామంకు చెందిన జిల్లపల్లి అవినాష్‌కు సూర్యాపేట జిల్లా మునగాల మండలం లోని తాడ్వాయి గ్రామంకు చెందిన విజయ (25) లకు పదేళ్ళ క్రితం వివాహం జరిగిందని వారు చెప్పారు. వీరికి ఇద్దరు పిల్లలు






ఉన్నారు. ఈ నేపథ్యంలో భార్య,భర్తలకు వరకట్నం విజయమై తరచు గొడవలు జరిగేవని, కుల పెద్దల సమక్షంలో సమస్య పరిష్కారం కోసం మాట్లాడి విజయను భర్త వద్దకు కాపురానికి

పంపామని మృతురాలు విజయ తల్లిదండ్రులు చెప్పారు. కాగా ఆదివారం తమ కుమార్తె విజయ గుండెపోటుతో చనిపోయిందని చెప్పి, కనీసం తాము వచ్చే వరకు కూడా ఆగకుండా నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లోని మార్చురీకి విజయ మృతదేహంను పోస్టుమార్టంకు తీసువచ్చారని వారు ఆరోపించారు. తమ కుమార్తె విజయను వరకట్నం కోసమే హత్య చేసి ఏమి తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. తమ కుమార్తె విజయను హత్య చేసిన అల్లుడు అవినాష్‌ను వెంటనే ఆరెస్టు చేసి తమకు న్యాయం చెయ్యాలని వారు పోలీసులను కోరారు. ఈ మేరకు మృతురాలు విజయ తల్లిదండ్రులు నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.

# రాష్ట్రంలో నియోజకవర్గంలోని మోడల్‌గా చూపిస్తా...

### మండలాలలో లింక్ రోడ్లు పూర్తి చేస్తాం... గాంధీనగర్ నుండి బొప్పారం రోడ్డుకు శంకుస్థాపనలో భట్టి

*చింతకాని, జూన్ 30, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో మధిర నియోజకవర్గానికి ఒక ప్రత్యేకమైన సముచిత స్దానాన్ని కల్పించడానికి శ్రీకారం చూపెడతానని డిప్యూటి సీఎం ఆర్ధిక శాఖ, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం తెలిపారు. మండల పరిధిలోని గాంధీనగర్ నుండి బొప్పారం గ్రామానికి వెళ్ళే లింకు రహదారికి బీటీ రోడ్డుకు రూ. 1.75లక్షల వ్యయంతో నిర్మించే పనులకు ఆయన శంకుస్దాపన చేశారు. శంకుస్దాపనకు హాజరైన భట్టి విక్రమార్కకు కోలాటం నృత్యాలతో మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో ఈ 5సంవత్సరాల కాలంలో మధిరలో ఉన్న అన్ని లింకు రహదారుల నిర్మాణానికి పునాదులు వేస్తానని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఇప్పటివరకు రూ. వేల కోట్ల పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మధిర నియోజకవర్గం ఒక టూరిజం ప్లేసులు గుర్తుండిపోయేలా మోడల్‌గా చేస్తానని ఆయన తెలిపారు. మహిళలకు ఇంద్ర డైరీ ద్వారా పాడిగేదెల పంపిణీ కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. హైదరాబాదులో ఉన్నా సరే మధిర నియోజకవర్గంలో ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులోనే ఉంటానని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు ఏలాంటి సమస్యలున్న స్దానిక ప్రజాప్రతినిధులతో గాని మండల స్దాయి లీడర్లతో కానీ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రాసద్, పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, కన్నెబోయిన గోపీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బందెల నాగార్జున, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చట్టు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, ఇనుకుల్లా సురారెడ్డి, ఎంపీటీసీ ఓర్సు



వీరభద్రం, వంగూరి రమేష్, సుబ్బయ్య, హదం సాహెబ్, బొప్పారం మాజీ సర్పంచ్ గౌస్యబి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీకి పుల్లన్న రాజీనామ

*బయ్యారం,జూన్30,ప్రభాతవార్త*

సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి చంద్రన్న వర్గం పార్టీకి ఎస్.పుల్లన్న ఆదివారం తన జిల్లాపార్టీ కార్యాదర్శి బాధ్యతలతోపాటు, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశోక్ పార్టీని నడిపిస్తున్న తీరును గమనించి ఎంతమాత్రం పార్టీని, ఉద్యమాన్ని ముందుకు తీసుకవెళ్లలేరనే నిర్ధారణకు వచ్చి రాజీనామ చేయాలని నిర్ణయించుకున్నానన్నారు. చంద్రన్న, అశోక్‌లు అనుసరిస్తున్న పద్ధతి విప్లవోద్యమానికి నష్టం వాటిల్లేలా ఉందన్నారు. తాను యధావిధిగా సాధినేని వెంకటేశ్వరరావు నాయకత్వంలోని న్యూడెమోక్రసి నిర్మాణంలో ఉండి పనిచేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు.



## నేరాలు-దారుణాలు

### పదవీ విరమణ పొందిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కళావతికి సన్మానం



*పెనుబల్లి, జూన్ 30, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డి. కళావతి పదవీ విరమణ సందర్భంగా ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు డాక్టర్ కిరణ్ సన్మానించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య, హెచ్ఓఈ శ్రీనివాస్, హెచ్ఎస్. ప్రకాశరావు, నాగేశ్వరరావు, పొట్టెమ్మ, నిర్మల కుమారి, ఆరోగ్య కార్యకర్తలు వరలక్ష్మి, మంగతాయారు, ఇస్రాత్ బేగం, కుమారి, శాంతమ్మ, కుమారి, కృష్ణకుమారి, కల్పన, త్రివేణి, నాగమణి, ఆశా కార్యకర్తలు యశోద కుమారి, అరుణ, విజయ, శ్రీదేవి, శాంత కుమారి, నాగలక్ష్మి, రజని తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ కట్టడాలు నిలిపివేయాలి



*మరిపెడ,జూన్30,ప్రభాతవార్త*

మండలంలోని గుండెపూడి గ్రామంలో మరిపెడకు సంబందించిన అక్రమ కట్టడాలను నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం డిప్యూటి తహశీల్దారకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గుండెపూడి గ్రామంలో 430సర్వే నెంబర్లు మరిపెడ మున్సిపాలిటికి సంబందించిన డంపింగ్‌యార్డు మాగ్రామంలో ఏర్పాటు చేయడం సరికాదన్నారు. డంపింగ్‌యార్డుతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అనారోగ్యాల బారిన పడుతారని అన్నారు. మరిపెడ మున్సిపాలిటికి చెందిన డంపింగ్‌యార్డును మరిపెడలోనే ఏర్పాటు చేసుకోవాలన్నారు. వెంటనే డంపింగ్‌యార్డు పనులను నిలిపివేయాలని లేనియెడల గ్రామప్రజల సహకారంతో రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా చేయడానికి సిద్దంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గుడుంబా రహిత మండలంగా తీర్చిదిద్దాలి

*మరిపెడ,జూన్30,ప్రభాతవార్త*

మరిపెడ మండలాన్ని గుడుంబా రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సమకరించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.హతిరాం అన్నారు. ఆదివారం మండలంలోని తాళ్లఉకల్ గ్రామంతో పాటు జాత్తాండ వివిధ గిరిజన తండాలలో పోలీస్ సిబ్బందితో ఏకకాలంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 20లీటర్ల నాటుసారాయి స్వాదీనం చేసుకొని 300లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేసి అందుకు బాధ్యులైన ఐదుగురిపై కేసునమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మరిపెడ సర్కిల్ పరిధిలోని అక్రమాలకు పాల్పడొద్దన్నారు. అధిక జనార్జనతో అక్రమ వ్యాపారాలు చేసి కటకటాల పాలుకావొద్దని సూచించారు. మీ ప్రాంతాలలో ఎవరైనా అక్రమ వ్యాపారాలకు పాల్పడితే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారిం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## దుమ్ముగూడెంలో మహాజన సభ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న పీఏసీఎస్ సొసైటీ కార్యాలయం నందు మంగళవారం మహాసభ జన సమావేశం నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవశపెట్టినన్న రైతు భరోసా పథకం గురించి రైతుల వద్ద తగు సూచనలు, సలహాలు తీసుకుంటామని, సంఘంలో ఉన్న రైతులందరూ సమావేశానికి ఉదయం 10 గంటలకు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు .

## టీ20 ప్రపంచ కప్‌లో భారత్ విజయవంతంపై యువత సంబురాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రపంచ టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి కప్పును సొంతం చేసుకోవడం పట్ల దుమ్ముగూడెం మండలం యువత సంబురాలునిర్వహరించారు. మడలపరిధలోని బైరాగులపాడు, లక్ష్మీనగరంకు చెందినప యువకులు ఆదివారం బైక్‌ర్యాలీ నిర్వహించి, యువకులు భారత జెండాలను పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. అనంతరం టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టుకుని సంబురాలునిర్వహించారు. 13 సంవత్సరాలు తరువాత ప్రపంచ టీ20 కప్పునుభారత్ కైవసం చేసుకోవడంతో జయహో భారత్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

## కాశీనగరంలో లక్ష్మీదేవికి నూతన ఆలయ నిర్మాణం

### -ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం కాశీనగరంలోని లక్ష్మీదేవి అమ్మవారికి గ్రామస్తులు నూతనంగా వారి ఆలయాన్ని నిర్మించి ప్రత్యేక పజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం హోమాన్ని నిర్వహించి పూజలు చేశారు. వేదపండితుడు రాఘవశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రయోక్తంగా నిర్వహించారు. కుంకుమ పూజ, అమ్మవారి ప్రతిమలకు 101 బిందెలతో అభిషేకాలు చేశారు. అనంతరం సాయంత్రం గ్రామ పురవీధుల్లో మేళతాళాలతో ఉరేగింపులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాశీనగరం మాజీ సర్పంచ్ కనకదుర్గ, పలువురు భక్తులు, మహిళలు, పాల్గొన్నారు.



## ఆశ్రమంలో పదవివిరమణ చేసిన కామాటికి సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని మంగువాయిబాడువా గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో కామాటిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కల్లూరు నీలమ్మను ఆదివారం పలువురు సన్మానించారు. భద్రాచలం ఐటిడిఏకు చెందిన ఏటీడీవో నర్సింహారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ... ఎన్నో సంవత్సరాలుగా ఆశ్రమపాఠశాలలో పనిచేస్తూ ఆశ్రమంలో ఉన్న విద్యార్ధులను కంటికి రెప్పలా కాపాడుకుని పదవి విరమణ చేసిన నీలమ్మ సేవలు మరువలేనివని, ఆశ్రమ పాఠశాల నిర్మాణం కోసం ఎకరాం స్థలం దానం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురును ఆమెను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏవో కృష్ణార్జున, హెచ్.ఎం.వీరకుమారి, సర్వేశ్వరరావు, నారాయణ, రంగయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అంగనవాడిలా శిక్షణ తరగతులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



అంగన్వాడీ టీచర్లకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం తాళ్ల గోమ్మూరులో ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ ప్రమీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మూడు నుండి ఆరు సంవత్సరాల చిన్నారులకు బోధించే అంశాల గురించి ఆటపాటలతో విద్య మానసిక ఎదుగుదల సామర్థ్యం గురించి టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. తొలిరోజు శిక్షణకు 35 మంది అంగన్వాడీ టీచర్లు హాజరైయ్యారు. ఈ శిక్షణ ద్వారా ప్రతి అంగన్వాడీ టీచర్‌కు చిన్నారులకు ఏ విధంగా శిక్షణ ఇవ్వాలో తెలుసుకోవడం నేర్చుకున్నారని తెలిపారు. ఇద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయుటకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎన్జీవో సంస్థ ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ

### -ఇద్దరు యువకులకు గాయాలు

చర్ల ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని చర్ల వెంకటాపురం ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. గాయాలైన యువకులను గ్రామస్తులు హుటాహుటిన వైద్యశాలకు తరలించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి కొంత ఆందోళన కరంగా ఉన్నట్లు తెలిసింది.

## భద్రాద్రిలో యువకుడు బలవన్మరణం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడి మరణించిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్ళగా యక్కలశెట్టి భార్గవ్ (23) శుక్రవారం మధ్యాహ్నం గడ్డి మందు సేవించగా ... గమనించిన స్థానికులు కుటుంబసభ్యులకు, స్నేహితులకు సమాచారం ఇవ్వడంతో స్థానిక నిఖిత ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అప్పటికే విషయం విషమించడంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తుండగా భార్గవ్ ఆదివారం తెల్లవారుజామున 4.30 గంటలకు తుది శ్వాస విడిచాడు. భౌతికకాయాన్ని స్వగ్రామమైన యటపాక తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. యటపాక గ్రామమంతా శోకసంద్రంతో నిండిపోయింది. తల్లిదండ్రులు, గ్రామస్తులు, బంధువుల రోధనలు మిన్నంటాయి. స్నేహితులంతా కన్నీంటి పర్యంతం నడుమ అంత్యక్రియల్లో పాల్గొని సాగనంపారు. యువకుడు బలవనర్మరణానికి కారకులను కఠినంగా శిక్షించాలని స్థానికులు,కుటుంబసభ్యులు, స్నేహితులు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## టి20 క్రికెట్ వరల్డ్‌కప్‌లో ఘనవిజయం పట్ల సంబరాలు

జనగామ టౌన్, జూన్ 28 ప్రభాతవార్త :

టీ20 క్రికెట్ వరల్డ్‌కప్‌లో సౌతాఫ్రికాపై భారత్ ఘనవిజయం సాధించడంపట్ల జనగామ జిల్లాకేంద్రంలో శనివారం రాత్రి యువత సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని యువత టి20 వరల్డ్‌కప్‌లో అనూహ్యంగా ఉత్కంఠ పోరులో సౌతాఫ్రికాపై గెలుపుసాధించడంతో భారత క్రికెట్ అభిమానులు, యువత సంతోషంగా జాతీయజెండాను చేతపట్టుకుని జనగామ బస్టాండ్ చౌరస్తా నుంచి నెహ్రూపార్కు మీదుగా గణేష్‌గుడి ముందునుంచి రైల్వేస్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జైభారత్, వందేమాతరం అంటూ స్లోగన్స్ ఇస్తూ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సాయి, రాజేష్‌రెడినడ, అసద్, రిజ్వాన్, మోయిస్, బసీద్, పజల్,రహీం, చందు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వాకర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

జనగామ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని బతుకమ్మ కుంట ప్రాంతంలో ఏర్పాటుచేసిన వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీకి ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్‌గా బత్తిని చుక్కయ్య పాల్గొనగా ఎన్నికల్లో పానుగంటి శ్రీనివాస్, బైరు వెంకటేశ్వర్లు మధ్య ఎన్నికలు నిర్వహించగా ఈ ఎన్నికల్లో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బైరి వెంకటేశ్వర్లు ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా సిద్దం శివకుమార్‌లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బొల్లంపల్లి నాగేందర్, బోయినిరాజు, బొల్లంపల్లి మహేందర్, చెంచారపు బుచ్చిరెడ్డి, మేడశ్రీను, వెంకటేశ్, సంపత్, తిప్పారపు ఆనంద్, గజ్జెల నర్సిరెడ్డి, తీగల సిద్దుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జనగామ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రం లోని ఏబీవీ హైస్కూల్‌కు చెందిన 1994-95బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 30సంవత్సరాల తరువాత కలుసుకున్న వారు వారి తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులకు మర్యాదపూర్వకంగా శాలువాలతో సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, రేణుక హాజరుకాగా, కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు గొట్టం రజిత, అరుణ, జ్యోతి, మంజుల, రమ, మాధవి,కౌసల్య, సరోజిని, పెద్దోజు జగదీష్, ఆరుట్ల భగవాన్, అనిల్, సంపత్, శ్రీను, డాక్టర్‌భాస్కర్, నరేందర్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

*మధిరరూరల్, జూన్ 30, ప్రభాతవార్త:*
మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం మధిర మండలంలోని చిలుకూరు, వంగవీడు, మర్లపాడు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని వంగవీడు గ్రామంలో రూ.30కోట్లతో చేపట్టనున్న బోనకల్-ఆళ్లపాడు, వంగవీడు గ్రామాల వరకు బీటీ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన









చేశారు. అలాగే చిలుకూరు గ్రామంలోని శివాలయం వద్ద రూ.70లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు, చిలుకూరు-దొడ్డదేవరపాడు వరకు రూ.2.85కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మర్లపాడు-పెనుగొలను, సిద్దినేనిగూడెం వరకు రూ.2.75కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు, మాటూరు నుంచి ముస్లిం కాలనీవరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం మర్లపాడు గ్రామంలో పలువురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను అమలుచేసి తీరుతుందన్నారు. సంపదను సృష్టించి, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఆర్థికంగా ఎదగడానికి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అప్పగించామన్నారు. తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయబోతున్న మీసేవ సెంటర్ల నిర్వహణ కూడా మహిళలకు అప్పగిస్తామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వాలంభన కోసం తమ ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఆయా గ్రామాలకు వచ్చిన భట్టి విక్రమార్కకు మహిళలు ఎదురేగి కుంకుమదిద్ది ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, ఎంపీపీ మెండెం లలిత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు తూమాటి నవీన్‌రెడ్డి, నిడమానూరి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిద్రమత్తులో నిఘా నేత్రాలు



*బోనకల్, జూన్ 30, ప్రభాతవార్త*
మండల కేంద్రంలో నేరాలను నియంత్రించే నిఘా నేత్రాలు నిద్ర మత్తులో ఉన్నాయని స్థానికులు అంటున్నారు. భద్రత వ్యవస్థ యంత్రాంగం విషయంలో మనరాష్ట్రం దేశంలోనే నెంబర్ -1 అని నిత్యం గొప్పలు చెబుతున్నారు. అధికారులతో పాటు నాయకులు నిఘా నేత్రాలు నేరాలను నియంత్రించడానికి గొప్పగా పని చేస్తాయని చెబుతుంటారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పటిష్టమైన పక్బందీ పోలీసు వ్యవస్థ ఉంది. నేరాలను గంటల వ్యవధిలోనే చేధించే డేగ కళ్లలాంటి నిఘా నేత్రాలు దేశంతఓ పోల్చుకుంటే మన రాష్ట్రంలో 69 శాతం ఉండడం గర్వకారమని నేతలు అంటుంటారు. అధికారులు కూడా ఒక్క సిసి కెమేర 100 మంది పోలీసులతో సమానమని అంటున్నారు. వాస్తవానికి ఈ సిసి కెమరాల ద్వారా ఎన్నో కేసులను గంటల వ్యవధిలోనే చేధించిన సందర్భాలు ఉన్నాయి. మండల కేంద్రంలో వివిధ సెంటర్లలో రక్షణ కోసం ఏర్పాటు చేసిన కెమరాలలో మాత్రం ఈ ప్రాంతం కనపడదు. ఒక్క సిసి కెమెరా కూడా పని చేయకపోవడం విశేషం. గతంలో చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా ఇచ్చిన డబ్బుతో గతంలో పోలీసులు నిఘా నేత్రాలు ఏర్పాటు చేశారు. కొన్ని నెలలు మాత్రమే అవి పని చేశాయి. ఇపుడు సిసి కెమెరాలు ఉన్నాయని వినడానికి విడ్డూరంగా ఉంది. ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ వ్యాపారంతో కళకళాడుతుంది. ఈ ప్రాంతంలో రియల్ వ్యాపారుల రక్షణ వ్యవస్థకు సహకరిస్తే తప్పేంటి అని ప్రజలు అంటున్నారు. మరి పోలీసు ఉన్నతాధికారులు ఈ విషయం పట్ల దృష్టి ఎందుకు పెట్టడం లేదనేది ప్రజలు అడుగుతున్న ప్రశ్న. క్లిష్టమైన కేసుల దర్యాప్తులో సిసి కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇంతటి సిసి కెమెరాలు పనితనంపై పర్యవేక్షణ పట్టింపు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శమని స్థానికులు విమర్శిస్తున్నారు. దినాదినాభివృద్ధి చెందుతున్న మండల కేంద్రంలో నిఘా నేత్రాలు నిద్రపోవడమంటే నేరస్తులు సులువుగా తప్పించుకునే అవకాశం కల్పించినట్టే. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిని రిపేరు చేయిస్తే భద్రతా ప్రమాణాలు ఇక్కడ మరింత మెరుగు పడతాయని మండల వాసులు అభిప్రాయ పడుతున్నారు.

## అనధికార రేషనలైజేషన్‌ను ఆపాలి

*మహబూబాబాద్ ప్రభాతవార్త*
రాష్ట్రంలో చేపడుతున్న అనధికార రేషనలైజేషన్‌ను వెంటనే ఆపాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్టం ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల మూతబడనీయమని మూసేసిన వాటిని కూడా తెరిపిస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు భిన్నంగా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్‌జిటి బదిలీల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో చాలా పాఠశాలల్లో ఖాళీలు చూపించడం లేదని దీనికంటే ముందు కూడా విద్యార్థుల సంక్య తక్కువగా ఉందనే నేపంతో పోస్టులను నింపలేదన్నారు. గతంలో ప్రత్యేక నిబందనలు రూపొందించి ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి కనీస సమాచారం ఇచ్చి రేషనలైజేషన్ చేశావారని ప్రస్తుతం బదిలీల్లో ఆయా ఖాళీలను చూపకుండా రేషనలైజేషన్ చేస్తున్నారన్నారు. టిచర్ పోస్టుల అనధికారిక క్రమబద్ధీకరణను మహబూబాబాద్ జిల్లా టిపిటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అన్ని ఖాళీలను చూపించి బదిలీల అనంతరం మిగిలిన వాటిని ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా బదిలీల వెబ్‌ఆప్షన్ ప్రక్రియను మరోక్కరోజుకు పొడించాలన్నారు. ఆయన వెంట సంఘం ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## కండక్టర్ రమేష్‌కుమార్‌కు సన్మానం



*మధిరరూరల్, జూన్ 30, ప్రభాతవార్త:*
ఆర్టీసీలో గత 35సంవత్సరాలుగా కండక్టర్‌గా పనిచేసిన పెరుగు రమేష్‌కుమార్‌ను పలువురు ఆదివారం ఘనంగా సన్మానించారు. మధిర ఆర్టీసీ డిపో నందు జరిగిన కార్యక్రమంలో రమేష్‌కుమార్ దంపతులను మునిసిపల్ కౌన్సిలర్ యర్రగుంట లక్ష్మీ, రమేష్, ఖమ్మంజిల్లా ఆయూష్ ఉద్యోగుల సంఘం నాయకుడు కందుల రాంబాబు, తాండ్ర తిరుమలరావు, దోర్నాల రామకృష్ణలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## బిల్డింగ్ పెద్ద మేస్త్రీల సమావేశం



*మధిరరూరల్, జూన్ 30, ప్రభాతవార్త:*
మధిర పట్టణ బిల్డింగ్ పెద్ద మేస్త్రీల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. పెద్దబ్బాయి మాట్లాడుతూ కొత్త, పాత కలయికత అందరూ కలిసి ఈ సమావేశం నిర్వహించటం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరం ఒకే కుటుంబంలా ఉండాలని సూచించారు. అనంతరం పెద్ద మేస్త్రీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలేశ్వరరావు, జక్రేష్, రమణ, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను ప్రజలే కాపాడుకోవాలి

*ముదిగొండ, జూన్ 30, ప్రభాతవార్త :*
టీఎస్ యుటీఎఫ్ సీనియర్ నాయకులు బండారుపల్లి రాజారావ్ రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమం పాఠశాల సహ ఉపాద్యాయులు వెంకటేశ్వర అధ్యక్షతన ఆదివారం చొప్పకట్లపాలెం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన చావ రవి మాట్లాడుతూ.... రాజారావు 23సంవత్సరాలు పైగా ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతగా పనిచేసి ఎందరో విద్యార్ధిని విద్యార్థులను ఉన్నత స్దానానికి ఎదగడానికి కృషి చేశారు. అలాగే ఉపాధ్యాయ సమస్యలపై వివిధ సందర్భాల్లో జరిగిన పోరాటాల్లో చురుకుగా పాల్గొని ఉపాధ్యాయులు చైతన్యాన్ని నింపారు. వారి సేవలు భవిష్యత్తులో మరింతగా ఉపయోగపడాలని, పేదల జీవితాల్లో వెలుగు నివ్వాలని , కష్టజీవులకు అండగా ఉండాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నానాటికి పిల్లల సంఖ్య తగ్గిపోతుందని తెలిపారు. భవిష్యత్తులో ఇదే కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువ ప్రాంతాల్లో కనుమరుగే పరిస్దితి వస్తుంది. అందుకోసం వెంటనే ప్రభుత్వ పాఠశాలలో కేజీ తరగతులు ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించాలని కోరారు. స్కావెంజర్లను ప్రభుత్వం నిర్వహించాలి.



# మంత్రివర్గ విస్తరణలో మాధవరెడ్డికి చోటుకల్పించాలి



నర్సంపేట,జూన్ 30, ప్రభాతవార్త

క్రమశిక్షణకు నియమ నిబంధనలకు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ప్రజల మనసును దోచిన రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పించాలని మండలంలోని ముగ్దుంపురం ఎంపిటిసి చీకటి స్వరూప ఓదయ్యగౌడ్ కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎప్పుడు పోటీచేసిన గెలుపొందే సత్తా ఉన్న మాధవరెడ్డి పొత్తులో భాగంగా తన సీటును త్యాగం చేసి అప్పటి కంబంపాటి లక్ష్మారెడ్డిని గెలిపించాడన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకపోయినా ప్రజల మద్దతుతో ఇండిపెండెంట్‌గా గెలుపొంది తిరిగి తన మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీలో చేరిన ఘనత మాధవరెడ్డిదన్నారు. ఇండిపెండెంట్‌గా గెలిచిన మాధవరెడ్డిని పార్టీలోకి రప్పించుకోవడానికి కేసిఆర్, కేటీఆర్, హరీష్‌రావులు ఎన్నో ప్రలోభాలు పెట్టినప్పటికి మంత్రి పదవి ఇస్తానని ఆశ చూపినప్పటికి కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న ప్రేమ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఉన్న అభిమానంతో కన్నతల్లి లాంటి పార్టీలోనే చేరాడన్నారు. అవకాశ రాజకీయాల కోసం పార్టీ పదవులు, మంత్రి పదవుల కోసం లాలూచి పడే నేటి రోజుల్లో మాధవరెడ్డి అలాంటి ప్రలోభాలకు లొంగకుండా నికార్సయిన కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఉంటున్నారన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా అధికారంలో లేకున్నా లోకల్ బడీ ఎన్నికల్లో నర్సంపేట గడ్డమీద కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను గెలుపొందించుకున్నా దన్నారు. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా ప్రలోభాలకు గురి చేసిన పార్టీ మారని గొప్ప వ్యక్తి అన్నారు. ఇటీవల జరిగిన ఎంపి ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో అగ్ర భాగానా నిలివాడన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులలో సీనియర్ నాయకుడిగా పేరున్న మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

# ప్రజలు భక్తి భావాలను పెంపొందించుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మిర్యాలగూడ, జూన్ 30 ప్రభాతవార్త

దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని, ప్రజలు భక్తి భావాలను పెంపొందించుకోవాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేనల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో శ్రీశ్రీశ్రీ శ్రీదేవిభూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి పర్వంతవర్ధిని సమేత శ్రీ అగస్త్యేశ్వరస్వామి దేవస్థాన సప్తమ వార్షిక కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, అలయ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిదంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పాక్స్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్, మాజీ ఎంపిటిసి జెట్టి లింగయ్యయాదవ్, గ్రామపార్టీ అధ్యక్షులు చిమట అంజనేయులు, వెంకన్న, నాగేందర్, రవి,వెంకన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివ శర్మకు తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం

దుగ్గొండి, జూన్ 30, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ కడివెండి శివకుమార్‌కు తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్‌లో సాహితి వేదిక పురోహిత జ్యోతిష్య రంగంలో మాజీ ప్రధాని భారతరత్న పీ.వీ నర్సింహారావు జయంతి ఉత్సవాల సందర్భంగా అందజేశారన్నారు. ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మండల ప్రజలు అధికారులు ప్రజాప్రతినిదులు అభినందనలు తెలిపారు.

# పెద్దికి కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయాలు అవసరమా...?

నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త

ప్రజల విశ్వాసం కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయాలు అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నర్సంపేట సొసైటి మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవి అన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల విశ్వాసం కోల్పోయిన బిఆర్‌ఎస్ పార్టీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో 39 మంది ఎమ్మెల్యేలకే పరిమితం అయిందని తన సొంత పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోలేని కేసిఆర్ ఫామ్ హౌజ్‌లో మీటింగ్ పెడితే ఎంత మందికి హాజరయ్యారో పెద్ది తెలియదా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పూర్తి స్థాయిలో మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతు ఉంటేనే ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న విషయం పెద్ది సుదర్శన్‌రెడ్డికి తెలియక పోవడం విడ్డూరమన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్‌ఎస్ పార్టీకి ఉన్న ఎమ్మెల్యేలల్లో మిగిలేది ముగ్గురే అని పెద్ది గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకోవాలన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు

నెక్కొండ, జూన్ 30, ప్రభాతవార్త

మండలంలోని పత్తిపాక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ విద్యుత్ స్తంభం ప్రమాద బరితంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెక్కొండకి చెందిన ఈదునూరి ప్రభాకర్ అనే రైతు పొలంలో ప్రమాద భరితంగా విద్యుత్ స్తంబం ఉందని విద్యుత్ అధికారులు నూతన స్తంబాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక రైతులు కోరారు.



# 12వ వార్డులో పారిశుద్ధ్య పనులు

నర్సంపేట, జూన్ 30, ప్రభాతవార్త



పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్(12వ వార్డు)లో స్థానిక కౌన్సిలర్ మహమ్మద్ పాషా ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. శనివారం కురిసిన వర్షానికి కాలువల్లో పిచ్చి మొక్కలు ఉండడంతో చెత్తతో బ్లాక్ అయి రోడ్డు మీదకి నీళ్లు రావడంతో కౌన్సిలర్ జేసీబీతో తొలగించి క్లియర్ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు, వార్డు ఆఫీసర్ కాట శ్రీనివాస్, ఎన్టీఆర్‌నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సేవలందించిన వారిని మరిచిపోరు

దుగ్గొండి, జూన్ 30, ప్రభాతవార్త



సేవలందించిన వారిని ఎప్పుడు మరిచిపోరని ప్రధానోపాధ్యాయులు పెంచాల స్వామి అన్నారు. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్ ఉపాధ్యాయులు మొగిళి, రాజేష్, సౌజన్య ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. ఆదివారం ఘనంగా శాలువాలు, మెమోంటోలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పటికి మదిలో ఉంచుకుంటారన్నారు. ఉపాధ్యాయులు ప్రకాష్, రాజు, కల్పన, శ్రీవాణి, భద్రయ్య, రాంబాబు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలతో సహా తల్లి అదృశ్యం

చెన్నారావుపేట, జూన్ 30, ప్రభాతవార్త



పిల్లలతో సహా తల్లి కనిపించకుండా పోయిన సంఘటన మండలంలోని జోజిపే ట నారాయణతండా గ్రామంలో నెల కొంది. గ్రామానికి చెందిన బానోతు శైలజ ఈ నెల 29 ఉదయం భర్త సుధాకర్‌తో గొడవపడిందన్నారు. అనంతరం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇద్దరు పిల్లలు వర్షిత, అభినేష్‌ను తీసుకొని కనిపించకుండా పోయిందన్నారు. పలు చోట్ల వెతికినా ఎలాంటి సమాచారం లభించలేదన్నారు. కాగా మహిళా తండ్రి గుగులోతు రాంజా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు.

# నేడు రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

నేరేడుచర్ల జూన్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకంపై నేరేడుచర్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో జూలై 1న అభిప్రాయాల సేకరణ కోసం సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు పిఏసిఎస్ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గం.లకు స్థానిక పిఏసిఎస్ ఆవరణలో నిర్వహించే అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు హాజరవుతున్నందున రైతులు పెద్ద ఎత్తున హాజరై తమ అమూల్యమైన అభిప్రాయాలను వెల్లడించాలని కోరారు.

# రైతు భరోసా అమలుపై ప్రజాభిప్రాయ సేకరణ



నూతనకల్,30జూన్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో ఆదివారం రైతు భరోసా పథకంపై ప్రత్యేక జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అధ్యక్షురాలు నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులు రైతుబంధు పథకంలో మార్పులకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా సహకార ఆడిట్ అధికారి,డిప్యూటి రిజిస్ట్రార్ గజవెల్లి శ్రీనివాస్,ఏఆర్ అశోక్‌కుమార్,సీనియర్ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య,సీఈవో సంపేట వెంకన్న,ఏఈవోలు,సంఘం డైరెక్టర్‌లు, సంఘం సిబ్బంది,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణులకు జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలి

మిర్యాలగూడ, జూన్ 30 ప్రభాతవార్త

స్వర్ణకార, వడ్రంగి, శిల్ప, కంచరకమ్మరి పంచవృత్తులతో పాటు పౌరోహిత్యం, వాసు తదతర వృత్తులను చేసుకుంటూ జీవనం సాగి స్తున్నవిశ్వబ్రాహ్మణుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలని వనపర్తి డిప్యూటి కలెక్టర్ చొల్లేటి వెంకటేశ్వర్లు అన్నారు. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జెఎస్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని అయన మాట్లాడుతూ చేతి వృత్తి పనివారల విశ్వబ్రాహ్మణుల జీవనం అధునిక యంత్రం పరికరాలతో అగమ్యాగోచరంగా తయారైందని, వారిని అదుకునేందుకుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలన్నారు. అదరణ తగ్గిన చేతివృత్తుల వారికి ప్రభుత్వం రాయితీలపై పనిముట్లను పంపిణీ చేసి రుణ సౌకర్యంకల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దాసోజు శ్రీనివాస్, కొండోజు కృష్ణాచారి, సోము, శిరసనగండ్ల ఈశ్వరాచారి, అన్నభీమోజు నాగార్జునాచారి, ఇనుగుర్తి గోవర్ధన్, తాడోజు శ్రీనివాసాచారి, బొడ్డుపల్లి రామకృష్ణ, పగిడిమర్రి వెంకటాచారి, నారాబత్తుల శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# పని చేయని ఎటిఎంతో ఇబ్బందులు

### తరచూ మొరాయిస్తుండటంతో ప్రజల ఇక్కట్లు

*దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో గల ఎస్‌బిఐ ఎటిఎం గత కొంతకాలం పనిచేయడం లేదు. దీంతో బ్యాంక్ ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ఎస్‌బిఐ బ్యాంక్ ఆవరణలో బ్యాంక్‌కు సంబంధించిన ఎటిఎం ఒకటి ఉండగా అవుట్ సోర్స్ విభాగంలో






మరొకటి ఉంది. మండల కేంద్రం దమ్మపేటలో గల వా ్యపారస్థులు, ఉద్యోగులతో పాటు ఏజెన్సీలో పలు గ్రామాల నుండి వచ్చే వారికి సౌకర్యంగా ఉండేందుకు గాను రెండు ఎటిఎంలు అందుబాటులో ఉంచారు. అయితే స్థానిక ఎస్‌బిఐ బ్యాంక్‌కు సంబంధించిన ఎటిఎం ఏడాది క్రితమే మరమ్మత్తులకు గురి కాగా నేటికి ఆ ఎటిఎంను ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకు రాలేదు. ఇక మరో ఎటిఎం ఉన్నప్పటికి తరచూ మరమ్మత్తులకు గురౌతుంది. దీంతో మండలంలోని ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులతో పాలు పలు కంపెనీలలో పనిచేసే వారు, సుదూర ప్రాంతాల వాహన దారులు అనేక అవస్థలు పడుతున్నారు. అత్యవసర నగదు లావాదేవీల కోసం ఖాతాదారులు మండల కేంద్రానికి వస్తుండగా వారు నిరాశతో వెనుదిరగాల్సి న పరిస్థితి నెలకొంది. స్థానికంగా ఎటిఎం అందుబాటులో లేక పోవడంతో నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట గాని, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి పట్టణానికి గాని వెళ్ళాల్సి న దుస్తితి ఏర్పడిందని వినియోగదారులు వాపోతున్నారు. ఏటా ఎటిఎం సర్వీస్ చార్జీలు వసూలు చేస్తున్న బ్యాంక్ యాజమాన్యం ఖాతాదారులకు ఎటిఎం అందుబాటులో ఉంచడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. స్థానిక ఎస్‌బిఐ బ్రాంచ్ యాజమాన్యం అసలు పట్టించుకోవడం లేదని ఖాతాదారులు మండిపడుతున్నారు. ఇక మరో ఎటిఎం విషయంలో సంబంధిత కాల్ సెంటర్‌కు వినియోగదారులు ఫోన్ చేసి అడగ్గా ఎటిఎం తరచూ మొరాయిస్తుందని దానిని పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయాల్సి ఉందని



తెలిపారు. మండల ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని బ్యాంక్ ఖాతాదారులకు ఎటిఎంలను అందుబాటులో ఉంచాల్సి న బాధ్యత ఎస్‌బిఐ స్థానిక శాఖకు ఎంతైనా ఉందని ఖాతాదారులు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకొని వెంటనే రెండు ఎటిఎంలను అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

## అధికారులు నిబద్ధతతో పని చేయాలి

*నూతనకల్,30జూన్,ప్రభాతవార్త:*




అధికారులు నిబద్ధతతో పని చేయాలని, అలాంటప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రతి అధికారి పని చేయాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయా శాఖల అధికారులందరూ తమతమ నివేదికలను చదవి వినిపించగా, ఆయా అధికారులను



మండలంలోని గ్రామాలలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి నివేదికలను మళ్లి జరగబోయే సర్వసభ్య సమావేశంలో విధిగా సమర్పించాలని ఆదేశించారు. అనంతరం ఐదు సంవత్సరాల పదవికాలం పూర్తి చేసుకోబోతున్న ఎంపి పి, జడ్పీటిసి, ఎంపిటిసిలను మండల అభివృద్ధి సునీత నేతృత్వంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు ఈ కార్యక్రమంలోజడ్పీటిసి కందాల దామోదర్‌రెడ్డి, పిఎస్‌ఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, స్థానిక ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి, మండల తహసీల్దార్ శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి కీసర అశ్విత రెడ్డి, ఎంఈవో రాములు నాయక్, లావణ్య, గుండురావు, అశోక్, కరుణాకర్, ఏపివో శ్రీరాములు, ఆయా శాఖల అధికారులు, ఎంపిటిసిలు ,పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు సోమన్నమాదిగ

*పెన్‌పహాడ్,30జూన్,ప్రభాతవార్త:*

ఎస్సీ ఎ బిసిడి వర్గీకరణ కోసం జరిగిన 30ఏళ్ల పోరాటంలో మాదగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు ఒగ్గు సోమన్నమాదిగ అన్నారు. జులై 7న లోయర్ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహంవద్ద జరిగే మాదిగ అమరవీరుల సంస్మరణ సభ కరపత్రాలను ఆదివారం మండల కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. మాదిగల ఆత్మగౌరవం, అస్తిత్వం కోసం జరిగిన పోరాటం కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్రమోడి వెంటనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా చొరవ



తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 30 ఏళ్ల పోరాటంలో సురేందర్, భారతి, ప్రకాష్, జీవా, మహేష్, ప్రభాకర్, రవి వంటిఎంతోమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి అమరత్వం పొందారని గుర్తు చేశారు. ఆత్మగౌరవ పోరాటానికి మూడు దశాబ్దాలు నిండిన సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకొని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడానికి అమరుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## గ్రామాభివృద్ధికై కదలిన యువత



*దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:*


దమ్మపేట గ్రామాభివృద్ధికై ప్రశ్నించు, పోరాడు, సాధించు అనే నినాదంతో యువకులు కదిలారు. దమ్మపేట వార్తలు అనే గ్రూపులో పట్టణ అభివృద్ధి కోసం అడ్వకేట్ భవాని కృష్ణ, పిట్టల నవీన్‌లు ముందడుగు వేసి రాజకీయాలకు అతీతంగా సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. కొద్ది సమయంలోనే వీరి కృషికి అద్భుతమైన స్పందన లభించింది. వాట్సప్ సందేశం ద్వారా సమావేశానికి పిలుపునివ్వగా స్థానిక రైతువేదిక వద్ద ఆదివారం జరిగిన సమావేశానికి అధిక సంఖ్యలో యువత హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణ యువకులు, పెద్దలు, మీడియా మిత్రులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. యువకులు ప్రతీ ఒక్కరూ ఒక్కొక్క సమస్యను వివరించి పట్టణ అభివృద్ధికి తమ ప్రతిపాదనలను తెలియజేశారు. ప్రధానంగా గ్రామ గ్రంధాలయం, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడం, డ్రైనేజీ వ్యవస్థ పైన ప్రధానంగా చర్చ జరిగింది.

## ఎమ్మెల్యే సహకారంతో ఇరువురికి మెరుగైన చికిత్స



*దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకారంతో దమ్మపేట మండలానికి చెందిన ఇరువురికి మెరుగైన చికిత్స



అందింది. మండల పరిధిలోని రంగువారిగూడెం గ్రామానికి చెందిన చెప్పుల వెంకటేశ్వర్లుకు హార్ట్‌కు సంబంధించిన మూడు వాల్స్ పాడవ్వడంతో ఎమ్మెల్యే ద్వారా ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు పంపించగా అక్కడ కార్డియాలజిస్ట్ డాక్టర్ సీతారామ్ ఆధ్వర్యంలో మెరుగైన చికిత్స అందించి మూడు స్టంట్‌లు వేసి ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడారు. దీంతో ఆ కుటుంబం ఎమ్మెల్యేతో పాటు వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మారప్పగూడెం గ్రామానికి చెందిన కోర్స బొజ్జి స్పైనల్ కార్డ్ టిబితో బాధపడుతుండగా ఎమ్మెల్యే అనుచరుడు వంకా జానకీరామ్ ద్వారా ఎమ్మెల్యే సహకారంతో ఆరోగ్యశ్రీ ద్వారా ఖమ్మం మమత హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం పొందుతున్నారు.

# రోగులకు 'అమృత' హాస్పిటల్ భరోసా..

**- నిరుపేద కటుంబాలకు ఆపన్నహస్తం...**
**- వైద్యం అందించడమే కాదు సేవా కార్యక్రమాల్లో కూడా ముందంజ**
**- గిరిజన కుటుంబాలకు బాసటగా నిలుస్తున్న డాక్టర్ బాబురావు, డాక్టర్ జయ**
**- అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న యువ వైద్యులు**
**- వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...**

**కొత్తగూడెం, జూన్ 30 – ప్రభాతవార్త:**
"వైద్యమో రామచంద్ర అంటూ వచ్చిన ప్రతీ ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించి... వారి మన్ననలు అందుకుంటున్నారు ఈ యువ వైద్యులు... ఆస్పత్రి పేరు వింటే చాలు అందరికీ తెలిసిపోతుంది సదరు డాక్టర్ల హస్తవాస్తి ఎలాంటిందో అని... ఎవరైనా సరే 'అమృత' హాస్పిటల్‌కు వెళ్తున్నారు అంటూ ఇక ఎలాంటి ధోకా లేదు... నిరుపేదలు, మధ్యతరగతి వర్గాల వారు కూడా కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని పొందుతున్నారంటే అది ఆ డాక్టర్ చలువే అని చెప్పాలి. ఆయన పట్టిన కేసులన్నీ ఇప్పటి వరకు అన్నీ సక్సెస్ అయ్యాయనే చెప్పాలి. తమ వద్ద అంత డబ్బులు లేవు, ఇచ్చుకోలేమని చెప్పే గిరిజనులు, నిరుపేదల దుస్థితిని చూసి వారికి తోచినంత ఇవ్వమని చెప్పి వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా, వైద్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేస్తున్నారు మన యువ డాక్టర్ సాబ్... ప్రస్తుతం వైద్యం ఎంతో కాస్ట్లీ అయిపోయింది. అయిన దానికి కాని దానికి టెస్టుల పేరుతో ముక్కుపిండి మరీ వసులు చేసుకుంటున్న తరుణంలో... అందిన కాడికి దోచుకుంటున్న కొంతమంది వైద్యులు ఉన్న సమయంలో... అందరికీ ఆదర్శంగా



డాక్టర్ ఇరుకు బాబురావు

నిలుస్తున్నారు మన యువ వైద్యుడు ఇరుకు బాబురావు. ఆయనకు తోడుగా డాక్టర్ జయ బాసటగా నిలుస్తూ వైద్య సేవలు అందించడంలోనూ కాదు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా మేము సైతం అంటూ ముందుంటున్నారు." వైద్య వృత్తికే వన్నె తెచ్చే విధంగా ఈ యువ వైద్యులు అందిస్తున్న సేవలు చూసిన వారు శబాష్ అని మెచ్చుకోక తప్పదు...

**– గిరిజన కుటుంబాలకు బాసటగా నిలుస్తున్న డాక్టర్ బాబురావు**

కొత్తగూడెం పట్టణంలోని అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యంలోనే కాదు సేవా కార్యక్రమాల్లోనే అందరికీ ఆదర్శంగానే నిలుస్తోంది. అమృత హాస్పిటల్ అధినేత, ప్రముఖ పల్మనాలజిస్టు ఎండీ, ఐడీసీసీ డాక్టర్ బాబురావు ఎంతోమంది నిరుపేదలకు కార్పోరేట్ స్థాయి వైదనయం సైతం అతి తక్కువ ఖర్చుతో అందిస్తూనే మరోపక్క సహాయం కోసం ఎదురుచూసే ఎంతో మంది అభాగ్యులకు బాసటగా నిలుస్తున్నారు. గిరిజన ప్రాంత వాసులకు మెడికల్ క్యాంపులు సైతం నిర్వహిస్తూ వారికి అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందిస్తూ వారి కుటుంబాల్లో ఆనందపు వెలుగులు నింపుతోంది. అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మారుమూల గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు


కోవిడ్ సమయంలో అందించిన సేవలకు ఉత్తమ డాక్టర్ అవార్డును అందుకుంటున్న డాక్టర్ బాబురావు (ఫైల్)

హాస్పిటల్ అధినేత డాక్టర్ బాబురావు ఆపన్న హస్తం అందించారు. అన్ని విధాలుగా వారికి కావాల్సిన దుస్తులు, నిత్యావసరాలు అందిస్తూ తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. గతంలో చలికాలంలో వారికి రగ్గులు, స్వెట్టర్లు, పిల్లలకు దుస్తులు, నిరుపేదలకు నిత్యావసరాలు అందించి వారికి బాసటగా నిలిచారు. ఇవే కాకుండా ప్రముఖ షుగర్ వ్యాధి వైద్య నిపుణురాలు ఎండీ ఎన్‌పీడీఎం డాక్టర్ జయ సహాయ సహకారాలతో ఆ గిరిజన గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలకు తమవంతుగా చేయూ తను అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

**– ఉత్తమ వైద్యుడిగా డాక్టర్ బాబురావుకు ప్రశంసా**

కోవిడ్ సమయంలో డాక్టర్ ఇరుకు బాబురావు అందించిన వైద్య సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా అప్పటి జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి చేతుల మీదుగా బెస్ట్ డాక్టర్ అవార్డును అందుకున్నారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం బెస్ట్ డాక్టర్‌గా అవార్డు అందించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, ఆ బాధ్యతతోనే మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నట్లు చెప్పారు. జూలై 1వ తేదీన జరిగే డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ ఆయన డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. వైద్య వృత్తిలో ఉండి వైద్య సేవలు అందించడంతో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా తనవంతు పాత్ర పోషించడం తనకెంతో సంతోషంగా ఉందని డాక్టర్ బాబురావు తెలిపారు.

# వైద్యవృత్తిలో సత్తా చాటుకుంటున్న డాక్టర్ దంపతులు

**- ఒకరు కిడ్నీ స్పెషలిస్టు.. మరొకరు గైనకాలజిస్టు...**
**- అందరి మన్ననలు అందుకుంటున్న మాధవీ రాజశేఖర్‌లు...**
**- వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**

**కొత్తగూడెం, జూన్ 30 – ప్రభాతవార్త:**
"వారు స్టెతస్కోప్ పట్టుకొని వచ్చారంటే ఎంత క్రిటికల్ కేసు అయినా సరే చూసి నయం చేయక వదలరు... ఎంత అనారోగ్య సమస్యలతో వచ్చిన వారినైనా సరే ఆప్యాయంగా పలకరిస్తూ వారికి ఇబ్బంది కలగకుండా, వారు ఆందోళన చెందకుండా మృదువైన వారి మాటలతో ఆప్యాయతను పంచుతూ ఎంతపెద్ద అనారోగ్య సమస్య ఉన్నా సరే దాన్ని కూడా మర్చిపోయేలా, అనారోగ్యం ఉందని ఆందోళన చెందకుండా పేషెంట్ కండీషన్‌ను బట్టి ట్రీట్‌మెంట్ చేస్తూ పట్టణంలో తిరుగులేని వైద్యులుగా పేరు తెచ్చుకుంటున్న డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ మాధవి దంపతులు..." సోమవారం వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 'వార్తా' పత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది...

2005 సంవత్సరంలో జనరల్ సర్జన్‌గా డాక్టర్ రాజశేఖర్ సింగరేణి ఆస్పత్రిలో విధుల్లో చేరారు. ఆ సమయంలో సింగరేణి ఆస్పత్రిలో


డాక్టర్ రాజశేఖర్, మాధవి దంపతులు

మహిళకు ఆరుదైన శస్త్ర చికిత్స అందించి ఐదు కిలోల కణితి తొలగించి ప్రత్యేక గుర్తింపును అందుకున్నారు. బెల్లంపల్లిలోని సింగరేణి కార్మికుడి భార్యకు ఈ అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఆ సమయంలో సింగరేణి ఆస్పత్రిలో జనరల్ సర్జన్‌గా ఉన్న డాక్టర్ రాజశేఖర్ లోపరోటమీ అత్యాధునిక పద్ధతిలో శస్త్ర చికిత్స అందించి కడుపులో ఉన్న ప్రమాదకరమైన కణితిని తొలగించారు. డాక్టర్ రాజశేఖర్ నేతృత్వంలో గైనకాలజిస్టు, మత్తు డాక్టర్‌ల బృందం అందరూ కలిసి ఈ ఆపరేషన్ చేసి అందరి మననలు అందుకున్నారు. అప్పటి నుంచి డాక్టర్ రాజశేఖర్, మాధవీ దంపతులు అందరికీ సుపరిచితులయ్యారు. ఆ తర్వాత భార్యాభర్తలిద్దరు సొంత ఆస్పత్రిని ఏర్పాటు చేసుకున్నారు. రాజశేఖర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా నామకరణం చేసి కిడ్నీ సమస్యతో బాధపడే వారికి సైతం ఆయన అధునాతన టెక్నాలజీతో వైద్య సేవలు అందించి ప్రశంసలు అందుకుంటున్నారు. ఓ పేషెంట్ కిడ్నీలో నుంచి ఐదు సెంటీమీటర్ల పొడవు, 4 సెంటీమీటర్ల వెడల్పు ఉన్న రాయిని తొలగించారు. భర్త కిడ్నీ స్పెషలిస్టు అయితే భార్య డాక్టర్ మాధవీ గైనకాలజిస్టుగా మంచి పేరు సంపాదించుకున్నారు. గర్భిణీలతో నిత్యం ఆ ఆస్పత్రి రద్దీగా ఉంటుందని చెప్పక తప్పదు. ఎందుకంటే ఆమె కోత ఆపరేషన్ లేకుండా అత్యాధునిక పద్ధతిలో లాపరోస్కోపీ ద్వారా శస్త్ర చికిత్సలు కూడా అందిస్తున్నారు. గర్భసంచికి సంబంధించిన అన్ని రకాల లాప్రోస్కోపిక్ సర్జరీలు, గర్భసంచి తీసే ఆపరేషన్, గర్భసంచికి సంబంధించిన ఫైబ్రాయిడ్ గడ్డలు తొలగింపు, ఓవరీలో గడ్డలు తొలగింపు, గర్భసంచి, ట్యూబ్, వోవరి తొలగించుట, ట్యూబ్‌లోని ప్రెగ్నెన్సీ క్లీన్ చేయడం తదితర వాటిలో ఆమె సిద్ధహస్తురాలని చెప్పక తప్పదు. వైద్య వృత్తిలో మున్ముందు మరింత మందికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, మరింత గుర్తింపును సాధించాలని వైద్యుల దినోత్సవం సందర్భంగా 'వార్తా' పత్రిక కోరుకుంటోంది.


దౌర్జన్యానికి పాల్పడుతున్న గిరిజనసంఘాలనాయకులు

# రూ.20 లక్షలు ఇస్తే గిరిజన సంఘాలను మేనేజ్ చేస్తాం

**- లేదంటే మీ భూమిలో రాత్రికి రాత్రే గుడిసె వేయిస్తాం**
**- బోడ వీరన్న, రామకృష్ణలకు చెందిన భూమిపై కొందరు దౌర్జన్యం**
**- భూమిలోకి అక్రమంగా ప్రవేశించి అడ్డుకున్న వారిపై దాడి**
**- గతంలోనూ బెదిరించి రూ.50 వేల వసూలు చేశారని బాధితుల ఫిర్యాదు**
**- పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన ఎస్సై**

**చుంచుపల్లి/కొత్తగూడెం, జూన్ 30 – ప్రభాతవార్త:**
పదులు కాదు... వందలు కాదు... వేలు కాదు... లక్షలు కూడా కాదు... ఏకంగా రూ.20 లక్షలు ఇస్తే అంతా మేం చూసుకొని లంబాడీ, ఆదివాసీ సంఘాలు రాకుండా మేం మేనేజ్ చేసుకుంటాం.. మీ భూమిలో రాత్రికి రాత్రే గుడిసెలు వేయిస్తాం, తమ భూమిలోనికి అక్రమంగా ప్రవేశించి బెదిరిస్తు దౌర్జన్యానికి దిగడమే కాకుండా భూమిలో జెండాలు పాతేందుకు యత్నించి అడ్డుకున్న వారిపై సైతం దాడికి పాల్పడిన కొందరు వ్యక్తులపై బాధితుల ఫిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... జూలూరుపాడు మండలం గోపాతండా పంచాయతీ పరిధిలోని మాచినేనిపేట తండాకు చెందిన బోడ వీరన్న, భూక్యా రామకృష్ణ కలిసి దండముడి రవీందర్ అనే వ్యక్తి వద్ద రామాంజనేయ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, చుంచుపల్లి మండల పరిధిలోని సర్వే నంబర్ 137/2అ/1/2, సర్వే నంబర్ 137/2అ/2, 137/20/1/3లలో 10 ఎకరాల భూమిని రూ. 7 కోట్లకు బేరం కుదుర్చుకొని అడ్వాన్‌నసగా రూ.20 లక్షలు ఇచ్చారు. అనంతరం ఆ భూమిని డెవలప్ చేసేందుకు కన్వర్షన్ పొందారు. సుమారు వారం రోజుల క్రితం లావుడ్యా ప్రసాద్, కొమరం బుచ్చయ్యతో పాటు మరికొంత మంది వచ్చి మీరు భూమి కొన్నారు కానీ ఇది మొత్తం 1/70 యాక్టులో ఉందని, ఇది ప్రభుత్వ భూమి అని, తాము గతంలో ఇక్కడ 200 మందితో గుడిసెలు వేయించామని, తమకు, తమ పార్టీకి కొంత ఖర్చులు ఉన్నాయని, తమకు చెరో రూ.20 లక్షలు ఇవ్వాలని చెప్పి ప్రసాద్, బుచ్చయ్యలు డిమాండ్ చేశారని, అడిగింత డబ్బులు ఇస్తే ఆదివాసీ సంఘాల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా బుచ్చయ్య, లంబాడీ సంఘాల నుంచి లావుడ్యా ప్రసాద్ చూసుకుంటామని చెప్పారు. లేకుంటే భూమిలో రాత్రికి రాత్రే గుడిసెలు వేయిస్తామని బెదిరించారని బాధితుడు బోడా వీరన్న, భూక్యా రామకృష్ణ తెలిపారు. గతంలో కొమరం బుచ్చయ్యకు తమకు బెదిరించి మా వదనద రూ.50 వేలు తీసుకున్నాడని, మళ్లీ ఈ నెల 28న మద్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో తమ భూమిలోకి ట్రాలీ ఆటో, ఆటో, మోటార్ సైకిళ్లపై వచ్చిన లావుడ్యా ప్రసాద్, కొమరం బుచ్చయ్య, నూనావత్ రాంబాబు, బోడ శ్రీనివాస్, బట్టు రాంజీ, సంపత్, నందినితో పాటు మరికొంత మంది అక్రమంగా సమావేశమై తమ భూమిలోనికి ప్రవేశించి భూమిలో గుంతలు తవ్వి నష్టం కలిగించారు. దీని వల్ల రూ.25 వేలు నష్టం వాటిల్లిందని, జెండాలు పాతుతామని దౌర్జన్యం చేస్తూ మీకు భూమి అక్కడ ఎక్కడిదిరా అని దుర్భాషలాడుతూ బోడా వారన్న, భూక్యా రామకృష్ణపై దాడికి పాల్పడ్డారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీసులు లావుడ్యా ప్రసాద్, కొమరం బుచ్చయ్య, రాంబాబు, శ్రీనివాస్, బట్టు రాంజీ, సంపత్, నందినితో పాటు మరి కొంత మంది పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. కాగా వీరి వెనుక పెద్దల హస్తం కూడా ఉందన్న చర్చ జిల్లాకేంద్రంలో జోరుగా సాగుతోంది. ఈ విషయమై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్ తెలిపారు.

# నీట్ విద్యార్థుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

**విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నేడు చలో రాజ్‌భవన్**

**పిడిఎస్‌యు, పివైఎల్ రాష్ట్ర నాయకులు డిమాండ్**



**ఖమ్మం విద్యావిభాగం, జూన్ 30, ప్రభాతవార్త:**
నెలరోజులు గడుస్తున్నా నీట్ విద్యార్థుల పట్ల కేంద్రం ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నీట్ సమస్యపై విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నేడు రాజ్‌భవన్‌ను ముట్టడి జయప్రదం చేయాలని పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వెంకటేష్, పివైఎల్ రాష్ట్ర నాయకులు సురేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని వివిధ బిజేపి పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజి జరిగిందని దేశ వ్యాప్తంగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, మేధావులు ప్రజాస్వామ్యవాదులు ఉద్యమిస్తున్నారు. ఈ పేపర్ లీకేజి, స్కామ్ ద్వారా 24లక్షల మంది విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నా కూడా దీనిలో లక్షలాది మంది తెలుగు విద్యార్థులు కూడా ఉన్నారు. తెలుగు రాష్ట్రాల నుండి గవర్నర్ కేంద్ర మంత్రులుగా,ఎంపీలు కూడా ఇంతవరకు కనీసం స్పందించకపోవడం ఏంటని వారు వారిని ప్రశ్నించారు.

గత 20రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి యువజనసంఘాలు ఐక్య కార్యచరణ కమిటిగా ఏర్పడి ఉద్యమిస్తూ దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నా కేంద్ర మంత్రులు తెలుగు నీట్ యూజీ బాధిత విద్యార్థుల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మొండి వైఖరిని నిరసిస్తూ జూలై 1న రాజ్‌భవన్ ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి.లక్ష్మణ్, పివైఎల్ ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి ఎమ్.రవీందర్, గుండేటి ఆశోక్, పిడిఎస్‌యు నాయకులు పృద్వి, ప్రసాద్, వెంకటేష్, మాల్సర్ తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

# రిజిస్ట్రేషన్ భూమిని ఆక్రమించేందుకు కుట్ర

**ఏ పార్టీ, ఏ సంఘానికి సంబంధం లేదు**

**వాసిరెడ్డి శ్రీనివాసరావు**

**ఖమ్మం, జూన్ 30, ప్రభాతవార్త:**
తమకు చెందిన రిజిస్ట్రేషన్ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అటువంటి వ్యక్తులు మాపై దాడులు,దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వాసిరెడ్డి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. 1997లో వెలుగుమట్ల సర్వేనెంబర్ 494లో రెండు ఎకరాల భూమిని మా నాన్న వాసిరెడ్డి నాగేశ్వరరావు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఫోర్జరీ డాక్యుమెంట్‌లు సృష్టించి కొందరు తమ భూమిపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. కోర్టులో వారు ఓడిపోయినా కావాలని దాడులు దౌర్జన్యాలు మాపై చేస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా పలుమార్లు ప్రెస్‌మీట్ పెట్టి తమ డాక్యుమెంట్‌లు చూపించమని పేర్కొన్నారు. చేస్తున్న ఆగడాలను ప్రజలకు వివరించామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చామని తెలిపారు. ఏ పార్టీ నాయకులు కానీ, ఏ సంఘం నాయకులు కానీ సహకారం ఇవ్వలేదని తెలిపారు. చట్టం ప్రకారం తాము ముందుకు వెళ్తాం అని స్పష్టం చేశారు.

# పాత బస్టాండ్‌లో ఉచిత మెడికల్ క్యాంపు

**ఖమ్మం కల్చరల్,జూన్ 30, ప్రభాతవార్త:**
ఖమ్మం పాత బస్టాండ్‌లో ఆదివారం విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో బజరంగ్‌దళ్ ఖమ్మంజిల్లా శాఖ మాస్టర్ ఆధ్యాత్మిక సేవా సంస్థ ఖమ్మంశాఖ సోదర బృందం వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. పాత బస్టాండ్‌కు వచ్చిపోయే ప్రయాణికులు సద్వినియోగం చేసుకుని విజయవంతం చేశారు. షుగరు,బిపి, థైరాయిడ్ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. విహెచ్పి జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ, కార్యదర్శి బొడ్డు కృష్ణలు మాట్లాడుతూ రాబోయే సీజన్ వ్యాదులను నియంత్రించడానికి ఉచిత మెగావైద్య శిభిరాన్ని నిర్వహించామని అన్నారు. ఈ ఉచిత వైద్య శిభిరాన్ని ఉపయోగించుకున్న ప్రయాణికులకు,ఆటో కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముందు



ముందు ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలను పెట్టడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లురాములు, రాఘవ, శ్రీనివాస్, సుందర్ సాయికుమార్, పరిషత్ నగర అద్యక్షులు టీవి రాజు, కోశాధికారి పసుమర్తి శ్రీనివాస్, బజరంగదళ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల చేతుల్లోకి అంగన్‌వాడి కోడిగుడ్లు!

**నాణ్యతలేని చిన్న గుడ్లను**

**పిల్లలకు అందజేస్తున్న వైనం**

**అళ్లపల్లి జూన్30 ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం చిన్నపిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు రక్తహీనత లేకుండా పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడి కేంద్రాలను బలోపితం చేస్తుంటే మరో వైపు ఆంగన్‌వాడి కేంద్రాలకు మార్కెట్‌లో అమ్ముడు పోని కోడి గుడ్లను ఫ్రభుత్వ గుర్తింపుతో ముద్రవేసి ఈ చిన్న కోడి గుడ్లను అంగన్ వాడి కేంద్రాలకు పంపిచడంపై ఇది ఎవరు లోపం గుడ్లు పంపిచే అక్రమార్కులదా లేదా ప్రభుత్వ ముద్రవేసి పంపిచడంలో ఇంకా ఎవరిదైనా పాత్ర ఉందా అనే చర్చ జరుగుతోంది.

ఆక్రమార్కుల చేతుల్లో నుండి గుడ్లను పంపిస్తే ఆ గుడ్లపై ప్రభుత్వ సంబందిన గుర్తు ఎవరు వేస్తున్నారు.ఏది ఏమైనప్పటికి ఆంగన్‌వాడి కేంద్రాలలో 30 గ్రాముల వరకే ఉన్న ఈచిన్న కోడి గుడ్లు ఎన్నో సార్లు అంగన్‌వాడి టీచర్లు గుత్తేదార్లకు చెప్పినా అవే చిన్న కోడిగుడ్లు వస్తున్నాని వాపోతున్నారు. పిట్టగుడ్లు మాదిరిగా ఉండే ఈ కోడిగుడ్లను చిన్నారులకు బాలింతలకు, గర్భీణీలకు ఇవ్వడంతో సరైన పోషకాహారం అందదని అలాంటప్పుడు ఈ కోడిగుడ్లను అందించడం దేనికని వాపోతున్నారు. కొన్ని



అంగన్ కేంద్రాలలో అయితే ఆ చిన్న కోడి గుడ్లు కూడ లేవు కావాలనే కొన్ని అంగన్ వాడి కేంద్రాలో గుడ్లు ఉండి మరి కొన్ని అంగన్ వాడి కేంద్రాలలో గుండ్లు లేకపోవడంతో ఇక చిన్నారులకు గర్బీణీలకు బాలింతలకు ఈ పౌష్టికాహారం అందేదేప్పుడు ఇదేకాక అంగన్‌వాడి కేంద్రాలలోకి వచ్చే బియ్యం దొడ్డి బియ్యం రావడంతో చిన్నారులు గర్బీణీలు బాలింతలు తినలేకపోతున్నారని వాపోతున్నారు.

కొన్ని అంగన్‌వాడి కేంద్రాలలో తాగునీటి వసతి లేకపోడంలో కలిషతమైన నీరుని తాగడంలో అనారోగ్యపాలు అయ్యేఅవకాశం ఉందని చాల మంది బాలింతలు గర్బీణీలు ఆంగన్ వాడి కేంద్రాలకు వెళ్ళే పరిష్థితి లేదని ఆవేదన వ్యక్తం తక్షణమై జిల్లా కలెక్టర్ చోరవ తీసుకుని అంగన్ వాడి కేంద్రాలకు పంపిచే ఆ చిన్న పిట్ట కోడిగుడ్లను పరిశీలించి చిన్నారులకు బాలింతలకు గర్బీణీలకు దొడ్డిబీయ్యం కాకుండా సన్నబీయ్యం పంపించే విదంగా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు. అసలే వర్షకాలంలో కలిషతమైన నీరు తాగకుండా మంచినీటి సౌకర్యాన్ని ఎర్పాటు చేసేవిదంగా చూడాలని ఈ చిన్న కోడిగుడ్ల పై సీడిపీఓను చరవాణిలో ప్రయత్నించగా అందుబాటలోకి రాకపోవడంతో సూపర్‌వైజర్ విజయకుమారి వివరణకోరగా ఆ చిన్న కోడి గుడ్లు హైదరభాద్ నుండే వస్తున్నాయి .ఆ చిన్న కోడి గుడ్లు తెస్తున్నా కాంట్రాక్ట్‌కూడ తెలియజేశామని వారన్నారు.

# పదవి విరమణ పొందిన సత్యవతికి ఘనసన్మానం

**భద్రాచలం ప్రభాతవార్త:**



ఆదివారం ఐటీడీఏ ప్రాంగణంలోని మ్యూజియంలో టీసీఆర్ అండ్ టీఐ విభాగంలో ఎస్.సత్యవతి కార్యాలయం సహకురాలుగా విధులు నిర్వహించి ఉద్యోగ పదవీ విరమణ చేస్తున్న సన్మాన కార్యక్రమానికి భద్రాచటం ఏటీడీఓ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగం ఉన్న తర్వాత 61 సంవత్సరాలు వయసు రాగానే పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి తప్పదని విధి నిర్వమణలో ఉన్నంతకాలం తాను చేస్తున్న ఉద్యోగం బాధ్యతగా చేసి అధికారుల ప్రశంసలు పొందిన రోజే తాను చేసే ఉద్యోగానికి గుర్తింపు లభిస్తుందని అన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న సత్యవతికి డిడి ట్రైబల్ వెల్ఫేర్, పిఎంఆర్‌సి, టీసీఆర్ అండ్ టీఐ పర్యవేక్షకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఏవో కృష్ణార్జున, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్, వీరాస్వామి, చలపతి, పోషాలు, సర్వేశ్వర ద్వారా, రమణమూర్తి, రాములు తదితరులు పాల్గొన్నారు.




# బీటీపీఎస్‌లో పిడుగుపాటుకు రూ.25కోట్ల ఆస్తినష్టం

- యూనిట్-1లో 270మెగావాట్ల
- విద్యుత్ ఉత్పత్తికి బ్రేక్
- పునరుద్ధరణ పనులు
- చేపట్టేందుకు చర్యలు
- మణుగూరు బీటీపీఎస్‌ను సందర్శించిన
- జెన్కో డైరెక్టర్(థర్మల్) లక్ష్మయ్య

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 :* భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)లో పిడుగుపాటుకు ట్రాన్స్ ఫార్మర్ పేలి రూ.25కోట్ల ఆస్తినష్టం జరిగినట్లు జెన్కో డైరెక్టర్(థర్మల్) లక్ష్మయ్య అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు బీటీపీఎస్‌ను సందర్శించి



ప్రమాదంలో కాలిపోయిన జనరేటర్ ట్రాన్స్ ఫార్మర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పిడుగు పాటుకు ట్రాన్స్ ఫార్మర్ పేలి భారీగా మంటలు ఎగిసిపడ్డాయన్నారు. పిడుగుపడినట్లు సీసీ టీవీ ఫుటేజీలో రికార్డు అయ్యిందన్నారు. ఈ ప్రమాదంలో రూ.25కోట్ల వరకు ఆస్తినష్టం వాటినట్లు అంచనా వేస్తున్నట్లు, ట్రాన్స్ ఫార్మర్ టెస్ట్‌చేస్తే ఎంతవరకు డ్యామేజీ జరిగిందో పూర్తిగా తెలుస్తుందన్నారు. ఈ ప్రమాదంతో యూనిట్-1లో 270మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయిందన్నారు. పునర్నద్ధరణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అప్రమత్తమైన ఫైర్ సిబ్బంది ట్రాన్స్ ఫార్మర్‌లో మంటలు ఆర్పివేయడం వలన పెనుప్రమాదం తప్పిందన్నారు. ట్రాన్స్ ఫార్మర్‌లో ఉన్న ఆయిల్ కారణంగానే మంటలు పెద్దఎత్తున చెలరేగాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ సీఈ బి.బిచ్చన్న, సీఈ(థర్మల్) రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హాట్సాఫ్ టీమ్ ఇండియా

- ప్రపంచకప్ విజేత భారతజట్టుకు అభినందనలు
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 :* టీ20 క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై భారతజట్టు ఘనవిజయం సాధించడంతో హాట్సాఫ్ టీమ్ ఇండియా అంటూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 17ఏళ్ల నిరీక్షణ తర్వాత టీ20 వరల్డ్‌కప్‌లో భారత్ విజయం సాధించడం తనకు సంతోషాన్ని కల్గించిందన్నారు. ఈ విజయం రేపటి భవిష్యత్ క్రీడాకారులను మరింత ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భారత కెప్టెన్ రోహిత్‌శర్మ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

- ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షులు మంగీలాల్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 :* ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ అధ్యక్షులు, పర్యావరణ ప్రేమికులు ఎ.మంగీలాల్ అన్నారు. ఆయన ఆదివారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కొండాపురం సీఎస్‌పీ రైల్వేట్రాక్ సమీపంలో మొక్కలు నాటారు. సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.బలరాంను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి సంవత్సరం మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి, శివరామకృష్ణ, నాగేశ్వరరావు, శ్రీనివాస్, బైసన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ స్కూల్స్‌లో పుస్తకాల పేరుతో నిలువుదోపిడీ

- సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 :*



మణుగూరు మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల పేరుతో నిలువుదోపిడీ చేస్తున్నారని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ప్రైవేటు విద్యా సంస్థల యజమానులు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధికఫీజులు వసూళ్ళు చేస్తున్నా రని, నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా మణుగూరులోని ప్రైవేటు స్కూల్స్ చేస్తున్న ఫీజుల దందాపై దృష్టిపెట్టాలన్నారు. దీనిని విద్యాశాఖ అధికారులు నియంత్రించకుంటే సీపీఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. విద్యాసంస్థల్లో పుస్తకాలు, టై, బెల్ట్, బ్యాడ్జీలు అమ్మవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని అతిక్రమిస్తూ పెద్దఎత్తున దోపిడీ చేస్తున్నారని ఆయన తెలిపారు.

## రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలి

- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2, కొండాపురం గనులకు వెళ్లే మార్గంలోని రైల్వే అండర్‌బ్రిడ్జి రహదారి వద్ద వరదనీటి ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని రక్షణ చర్యలు తీసుకోవాలని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు రామనర్సయ్య అన్నారు. ఆయన ఆదివారం ఏఐటీయూసీ బ్రాంచి కమిటీతో కలిసి రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ యాజమాన్యం బ్రిడ్జి వద్ద రక్షణచర్యలతో పాటు ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ఏరియాలో రోడ్లన్నీ వర్షానికి బురదమయమై నడవలేని పరిస్థితి ఉందని, ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని ఆయన అన్నారు. మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, శనిగరపు కుమారస్వామి, కోడిరెక్కల శ్రీనివాసరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## మా యూనియన్‌తో సంబంధంలేని వారిని నమ్మవద్దు

- మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ
- బ్రాంచి ఉపాధ్యక్షులు కృష్ణంరాజు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 :*



ఐఎన్‌టీయూసీ యూనియన్‌తో సంబంధంలేని కొందరు వ్యక్తులు రిటైర్మెంట్ అయినప్పటికి పదవులపై మోజు తగ్గక మా యూనియన్ పేరు చెప్పుకొని పబ్బంగడుపుతున్న వారిని నమ్మవద్దని మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు కృష్ణంరాజు అన్నారు. ఆయన ఆదివారం పీవీకాలనీ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కొందరు నాయకులు ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్‌పార్టీలలో ఏపదవుల్లో లేకపోయినా ఎమ్మెల్యే వద్ద, సింగరేణి అధికారుల వద్ద తమ మాటలే చెల్లుబాటు అవుతాయని కార్మికులకు ప్రచారం చేస్తున్నారన్నారు. అలాగే యూనియన్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని వారికి యూనియన్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు. పైరవీలే లక్ష్యంగా పనిచేస్తూ యూనియన్‌ను, పార్టీని బద్నాం చేస్తున్నారని, వారిని కార్మికులు దగ్గరికి రానివ్వవద్దన్నారు. ఈ సమావేశంలో సూరపాక రాములు, సిలివేరు గట్టయ్య, బండారి జయరాజు, మిద్దెపాక శ్రీనివాస్, తాళ్లూరి రామకృష్ణ, మల్లికార్జున్‌లు పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్పత్రిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ
- బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు అన్నారు. ఆయన ఆదివారం బ్రాంచి కమిటీ నాయకులతో కలిసి ఆస్పత్రిని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోగులకు సదుపాయాలతో పాటు వైద్యసేవలు మెరుగుపరచాలన్నారు. ఆస్పత్రిలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, వీటి పరిష్కారానికి ఏరియా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కాలనీల్లో దోమల నివారణకు ఫాగింగ్, పిచ్చిమొక్కలను తొలగించాలని అన్నారు. ఆస్పత్రిలోని సమస్యలపై ఏరియా జీఎంను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిల్వేరు గట్టయ్యయాదవ్, షాబుద్దీన్, సంతోష్, చరణ్, రాము, రామకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో చోరీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30 :* మణుగూరు పట్టణంలో శనివారం రాత్రి ఫ్యాన్సీ, మొబైల్ షాపులో దొంగలు చోరీకి పాల్పడ్డారు. షాపు షట్టర్ తాళాలను పగలగొట్టి రూ.18వేల నగదును ఎత్తుకెళ్లారు. ఆదివారం బాధితుని ఫిర్యాదుమేరకు మణుగూరు పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*చిల్ప్యూర్, జూన్ 30 ప్రభాతవార్త :* చిల్పూ ర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో పదవ తరగతి వరకు చదువు కున్న 2013-14బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివా రం పాఠశాలలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈసందర్భంగా పదిసంవత్స రాల తరువాత కలుసుకున్న వారు వారి తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులకు మర్యాదపూర్వకంగా శాలువాలతో సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జ్యోతి, భాగ్యవతి, సుచరిత, కిషన్‌రెడ్డి, సుగుణాకర్‌రెడ్డి, కళ్యాణి, దిలీప్ హాజరుకాగా, కార్యక్రమంలో కర్ణాకర్, ప్రవీణ్, సాంబరాజ్, నవీన్, రాజేష్, యాదగిరి, తిరుపతి, రంజిత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘనంగా సత్కారం



**కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:** పోలీస్‌శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ గురునాథం, ఏఆర్ఎస్సై అబ్బయ్యలను ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న గురునాథం, జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏఆర్ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న అబ్బయ్యకు పోలీస్ శాఖలో ఈ రోజుతో తమ సర్వీస్‌ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగిందని అన్నారు. గత 40 సంవత్సరాలుగా



క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇదనదరు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభునయలతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఇదనదరు అధికారులు ప ఓలీస్ శాఖలో తమ అనుభవాలను ఎస్పీతో పంచుకున్నారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీస్



అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎస్‌బీ ఎస్సై శ్రీణివాసులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఈపీ ఆపరేటర్ అభ్యర్థులత రాతపరీక్ష



**కొత్తగూడెం సింగరేణి, జూన్30 - ప్రభాతవార్త:** సింగరేణి అంతర్గత నియామకాల్లో భాగంగా ఈపీ ఆపరేటర్ ట్రైనీ (కేటగిరి-5) పోస్టుల భర్తీకి రాతపరీక్షను నిర్వహించారు. డ్రైవింగ్ సామర్థ్య పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఆదివారం సింగరేణి మహిళా కళాశాలలో రాతపరీక్షను నిర్వహించారు. 828మంది అభ్యర్థులకు హాల్ టికెట్లను జారీ చేయగా 826 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షాకేంద్రాన్ని డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వీకే.శ్రీనివాస్, జీఎం పర్సనల్, వెల్ఫేర్ బీఆర్.దీక్షితులు పరిశీలించారు. ఎంపికల ఫలితాలను ఆదివారం రాత్రి నుంచి సింగరేణి వెబ్‌సైట్‌లో, ప్రధాన కార్యాలయంలోని ముఖద్వారం వద్ద ఉన్న నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచుతామన్నారు. సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో సీసీ కెమెరాల నిఘా నడుమ పరీక్షను నిర్వహించారు. జీఎం (ఐటీ) రామ్‌కుమార్ రావు, డీజీఎం (పర్సనల్) పి. వేణుగోపాలరావు, డీజీఎం (విజిలెన్స్) వీఎన్‌వీఎస్‌ఆర్.శాస్త్రి, విజిలెన్స్ అధికారి షాకీర్ మొహినుద్దీన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి జాకీర్‌హుస్సేన్, పర్సనల్ మేనేజర్ కె.ప్రకాశరావు, డీవైపీఎంలు నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్, డీవై. మేనేజర్(ఐటీ)ఎన్. చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ శారద పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు. ఇతర అధికారులు, సెక్యూరిటి సిబ్బంది, ఉద్యోగులు విధుల్లో పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్30 - ప్రభాతవార్త:** ప్రజల విజ్ఞప్తులను స్వీకరించే ప్రజావాణిని సోమవారం ఉదయం 10.30గంటలకు ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి విజ్ఞప్తులు, సమస్యలకు సంబందించిన అంశాలను లిఖిత పూర్వకంగా అందించాలన్నారు. అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు.

## ఇంటి ఆవరణలో కొచ్చిన అలుగు అరుదైన జంతువు





**లక్ష్మీదేవిపల్లి, జూన్ 30 - ప్రభాతవార్త:** మండలంలోని ఎదురుగడ్డ పంచాయతీ కల్లుగడ్డ వద్ద సోమరాజు ఇంటి ఆవరణంలోకి ఆదివారం ఓ అరుదైన అలుగు జంతువు వచ్చింది. వర్షాలు పడుతుండటంతో ఈ జంతువులు సాధారణంగా బయటికి వస్తుంటాయని, ఈ క్రమంలోనే జామాయిల్ తోట నుంచి ఇంటి ఆవరణలోకి వచ్చిన అలుగు జంతువును చూసి వారు ఆశ్చర్యానికి గురయ్యారు. అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఆ జంతువును అటవీ అధికారులు కిన్నెరసాని రిజర్వు వైల్డ్‌లైఫ్‌కు తరలించారు. అక్కడ జంతువును అటవీ అధికారులు వదిలారు. అటవీజంతువులను ఎలాంటి హాని చేయకుండా అటవీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో రాజును ఫారెస్టు అధికారులు అభినందించారు.

## ఎస్ఆర్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ



**కొత్తగూడెం అర్బన్, జూన్ 30 - ప్రభాతవార్త:** రామవరం 12వ వార్డు (సీఆర్‌పీ క్యాంపు)లో శ్రీరాములు రాయమల్లు చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు శ్రీరాముల విశ్వనాథ్ లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం సుమారు వంద మంది స్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, విద్యార్థులకు ఉపయోగపడే స్టేషనరీని పంపిణీ చేశారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాయలింగు, బండి భాస్కర్, అనుదీప్‌లు పాల్గొని మాట్లాడుతూ.... అన్ని దానాలకన్నా విద్యాదానం గొప్పదని, ఈనాటి బాలలే రేపటి తరం పౌరులని, నోట్ పుస్తకాలు అందుకున్న విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, సమాజానికి మంచిపేరు తేవాలని రాబోయే తరాలకు సేవ చేయాలని విశ్వనాథ్ దంపతులు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వెంకట్, మర్రి కృష్ణ, జెల్లి శ్రీను, ఉమాకాంత్, సంపత్, డేవిడ్, పురుషోత్తం, వేణు, రమేష్, సిరి రాందేవ్, వీరు, రామకృష్ణ, కత్తి శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి చేయూత



**చుంచుపల్లి, జూన్ 30 - ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మేదరి మహమ్మద్దీన్ కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. మండలంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ



జిల్లా యువనేత మూడ్ జయరాం నాయక్ బాధిత కుటుంబాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వంద కేజీల బియ్యంతో పాటు రూ.2 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాజా నాయక్, కిరణ్, వంశీ, రఘు, నవీన్, మహేష్‌లు పాల్గొన్నారు.

## ఏఆర్ఎస్సైకి ఘనంగా పదవీ విరమణ సన్మానం

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 30 - ప్రభాతవార్త:**



మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో కమాండెంట్ డి.శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు బెటాలియన్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో ఏఆర్ఎస్సై నారాయణరాజు పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలో ఆయనకు శాలువ కప్పి సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. 1983 బ్యాచ్‌కు చెందిన ఆయన పోలీస్ కానిస్టేబుల్‌గా భర్తీ అయి 41 సంవత్సరాలు పోలీస్ వృత్తిలో విధులు నర్విహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు అబ్దుల్ రషీద్, జవహర్‌లాల్, ఆర్ఐలురాంబ్రహ్మం, జీవీ రామారావు, స్వామి, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

## పీవీకే గనిలో సేఫ్టీ పూజ

**రుద్రంపూర్, జూన్ 30 - ప్రభాతవార్త:** సింగేరణి కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్‌లో సేఫ్టీ పూజను ఆదివారం నిర్వహించారు. ఏరియా జీఎం శాలెంరాజు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. సీఎండీ ఆధ్వర్యంలో మ్యాన్ రైడింగ్ సిస్టంను ప్రారంభించడంజరిగిందని, అప్పగి నుంచి గనిలో ఉద్యోగస్తుల హాజరుశాతం తగ్గి హాజరుశాతం పెరుగుతోందని అన్నారు. ఉద్యోగులు వారికి కేటాయించిన పనుల్లో శ్రద్ధగా రక్షణతో చేయాలని ప్రతీ ఒక్కరికీ రక్షణ ప్రథమం అని అన్నారు. జీఎంతో పాటు ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఎండీ రజాక్, ఏజెంట్ రవీందర్, మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

## - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు





*పాల్వంచ, జూన్ 30 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని కళాకారుల సంక్షేమానికి వారు పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పాకాలపాటి కృష్ణయ్య సాంస్కృతిక కళాపీఠం ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి నాటకోత్సవాలు, తెలంగాణ దూమ్‌దామ్ కార్యక్రమాలు మూడోరోజు చేరుకున్నాయి. కేటీపీఎస్ సీతారామా కల్యాణ మంటపంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడతూ.... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అన్నారు. వృద్ధ కళాకారులను పెన్షన్ కోసం కళారంగానికి భవన సదుపాయం, ఆలంకరణ దుస్తులు, ఆభరణాలు, పేద కళాకారులకు ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావుల ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని కృషి చేస్తామని అన్నారు. సీనియర్ కళాకారుడు పూతుంబాక కృష్ణప్రసాద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్నగౌడ్, పాకాలపాటి రోషయనయ చౌదరి, యర్రంశెట్టి ముత్తయ్య, తాటికొండ నర్సింగరావు, పతంగి చెన్నారావు, ముత్యాల హన్మంతరావు, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారీ, మురహరి నాగరాజు, గడ్డం ప్రసాద్, శనగ రాంచందర్, కల్యాణ్, పాతూరి రాంమోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# చెట్లను పెంచండి ... భావితరాలని కాపాడండి...

## - డిశ్చార్జ్ అయిన పేషెంట్లకు మొక్కలు పెంచాలని కోరుతున్న వైద్యుడు
## - డాక్టర్స్‌డే సందర్భంగా సేవా కార్యక్రమాల్లో డాక్టర్ బీఎస్ రావు

*కొత్తగూడెం/చంద్రుగొండ, జూన్ 30 - ప్రభాతవార్త:*

వైద్యం చేస్తున్న డాక్టర్లను మనం దేవుడిలా పూజించి తమ జబ్బులను నయం చేయాలని అంటూ డాక్టర్లను ప్రాధేయ పడుతుంటాము. కొందరు డాక్టర్లు తమ వద్దకు వచ్చిన రోగులను అందినకాడికి పిండేస్తున్నారు. ఆ తర్వాత మరో డాక్టర్‌కు రిఫర్ చేస్తారు... అక్కడ కూడా ఇదే తరహాలో రోగుల వద్ద డబ్బులు వసూలు చేస్తారు. ఎందుకంటే మనిషి ప్రాణం కంటే ఏది ఎక్కువ కాదు కాబట్టి... దాన్ని అవకాశం మార్చుకొని కొందరు డాక్టర్లు కోట్లు గడిస్తారు. అందుకు భిన్నంగా కొత్తగూడెంలో బీఎస్‌రావు అనే డాక్టర్ తమ వద్దకు వచ్చిన రోగులకు వైద్యం అందిస్తూ పేదలకు తక్కువ ఫీజుతో వైద్యం చేయడమే కాకుండా డిశ్చార్జ్ అయి వెళ్తున్న రోగులను ఇన్ని రోజులు మీకు వైద్యం చేసి ఫీజులు సైతం తగ్గిస్తున్నాం కానీ నా చిన్ని కోరిక



తీర్చాలంటూ డాక్టర్ కోరడం అంనదరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. మీ ఇంట్లో ఒక్కొక్కరు ఒక్కో మొక్కను నాటి దాన్ని పెంచి పెద్దది చేయాలంటూ తన సొంత ఖర్చులతోనే కొన్ని పండ్ల మొక్కలను వారికి అందజేస్తున్న డాక్టర్ బీఎస్ రావును మనమంతా అభినందించక తప్పదు. అందులోనే భాగంగా చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన మేడబోయిన మహేష్ గత వారం రోజులు క్రితం ముక్కు సమస్యతో డాక్టర్ బీఎస్ రావు వద్దకు వెళ్లిన మహేష్ ముక్కు ఆపరేషన్‌ను అతి తక్కువ ఫీజుతో వైద్యం చేసి గురువారం డిశ్చార్జ్ అయిన మహేష్‌కు డాక్టర్ ఓ పళ్ల మొక్కను అందజేసి ఈ మొక్కను పెంచి పెద్దది చేయాలని కోరారు. అలా ప్రతీ ఒక్కరూ మొక్కలను విధిగా పెంచడం వల్ల మన భావితరాల వారికి ఎంతో మేలు చెట్లను పెంచకపోతే కొన్ని సంవత్సరాల తర్వాత మనం పీల్చుడానికి ఆక్సీజన్ కూడా దొరకదు అందుకే తనవంతుగా చిన్ని నా ఈ ప్రయత్నం అంటున్నారు. అందుకే తన వద్దకు వచ్చిన రోజులకు వాళ్లకు వైద్యం చేస్తూ వారి ద్వారా మొక్కలు నాటించడం ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని డాక్టర్ బీఎస్‌రావు అన్నారు అంటూ మహేష్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన ఆశయానికి తోడుగా మేము ఈ మొక్కను మా ఇంట్లో నాటడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు ఆయన వద్దకు వచ్చిన ఎందరో రోగులకు పండ్ల మొక్కలు, వివిధ మొక్కలను డాక్టర్ కొని అందజేస్తారని మహేష్ తల్లి జానమ్మ తండ్రి వెంకటేశ్వర్లు తెలిపారు. ఒకవైపు వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతూనే మరోవైపు ముంచుకొస్తున్న ప్రమాదాన్ని అరికట్టేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ బీఎస్‌రావుని మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## గుండెపుడి రైతులు జలదీక్ష

### - లిఫ్టు ఏర్పాటు చేసి పంట భూములకు నీళ్లు ఇవ్వాలి

*జూలూరుపాడు, జూన్ 30 - ప్రభాతవార్త:*



మంలంలోని గుండెపుడి పంచాయతీ రైతులు ఆదివారం సీతారామా ప్రాజెక్టు కాలువ వద్ద జలదీక్ష నిర్వహించారు. సీతారామా ప్రాజెక్టు నుంచి వచ్చే కాలువ నుంచి గుండెపుడి పంచాయతీ రైతులకు లిఫ్టు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత రైతులు ఎంతో విలువైన పంట భూములను ప్రభుత్వం అడిగిన వెంటనే సీతారామా ప్రాజెక్టుకు ఇచ్చారని, గుండెపుడి పంచాయతీ రైతులకు చుక్క నీరు ఇవ్వకుండా వేరే జిల్లాలకు నీళ్లను పంపించాలని ప్రభుత్వ అధికారులు ప్రతిపాదనలు ఏర్పాటు చేస్తున్నారని, మా బాధలను సీఎం దయ ఉంచి గుండెపుడి పంచాయతీ రైతులకు లిఫ్టు ఏర్పాటు చేసి పంట భూములకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కొమ్మినేని కృష్ణమూర్తి, తూము కోటయ్య, గాదె నాగేశ్వరరావు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, గాదె సత్యనారాయణ, వేల్పుల గోపాలకృష్ణ, కంచర్ల శేఖర్, దుద్దుకూరి నరేష్, గాదె కృష్ణయ్య, ఎలమల సామేలు, దుదునకూరు శ్రీను, దొప్పా సత్యనారాయణ, మద్దెబోయిన నరసింహారావు, బాదావత్ రమేష్, నల్లమోతు కృష్ణయ్య, గాదె సురేష్, కల్యాణపు నరేష్, గోగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

## బ్లాక్ మార్కెట్‌కు ఎరువులు



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 30 - ప్రభాతవార్త:*

మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన బంగారు చెలకలో ఎరువుల షాపుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు., ఎరువులను బ్లాక్ మార్కెట్లకు తరలిస్తున్నారు. అడిగే వారు ఎవరూ లేకపోవడంతో గిరిజన ప్రాంతంలో ఉన్న రైతులకు, ఎరువుల షాపుల యజమానులు ఆడిందే ఆట పాడిందే పాట లాగా వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వ్యాపారస్తులు ఏది చెబితే అదే నడుస్తుంది. ఆదివారం ఓ ఎరువుల షాపు వద్ద ఎరువులు మూడు లారీలు వచ్చాయి. అయితే నిబంధన ప్రకారం వచ్చిన ఎరువులను గోడంలో దించాలి. దింపిన తర్వాత స్టాక్ బోర్డు పెట్టి ఎరువుల వివరాలను బోర్డుపైన రాయాలి. బిల్లుల ద్వారా ఎరువుల బస్తాలను రైతులకు అందించాల.ఇ కానీ అక్కడ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా లారీ నుంచి నేరుగా ట్రాక్టర్లు, బొలోరో వాహనాల్లో ఎలాంటి బిల్లులు లేకుండా కొంతమంది దళారులకు తరలిస్తున్నారు. ఈ విషయమై ఏవో రాకేష్‌ను వివరణ కోరగా... సంబంధిత షాపు యజమానికి స్టాక్‌తో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఎరువులను పంపిణీ చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు



*పాల్వంచ, జూన్ 30 - ప్రభాతవార్త:*

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి అధిక



సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. తమకు చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాసనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి బడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి కల్పించారు. ఈవో రజినికుమారి పర్యవేక్షణలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఉర్దూఘర్‌లో తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం



*కొత్తగూడెం, జూన్ 30 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఎంజీరోడ్‌లోని ఉర్దూఘర్ తొలి దశ ఉద్యమకారులను రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు, ఉర్దూఘర్ అధ్యక్షుడు నయీం ఖురేసి ఘనంగా సన్మానించారు. 1969 తెలంగాణ తొలి ఉద్యమానికి బీజం వేసి ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నడిపిన ఆనాటి ఉద్యమకారులను సత్కరించారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం 15 ఆగస్టు 1947కు వచ్చినప్పటికీ మన తెలంగాణకు నిజాం సర్కార్ నుంచి విముక్తి 17 సెప్టెంబర్ 1948లో రావడం జరిగిందని అన్నారు. అనంతరం 1950 నవంబర్ ఒకటో తేదీన ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడిన తర్వాత తెలంగాణ చాలా నష్టపోవడం జరిగిందని, తొలి తెలంగాణ ఉద్యమం కేటీపీఎస్ పాల్వంచలో 1968 జూలై ఒకటో తేదీన టీఆర్‌సీ ద్వారా 1400 ఉద్యోగాలున్నా కేవలం కేటీపీఎస్‌లో సాధారణ కారఖ్మికుడు నిరాహార దీక్ష ద్వారా ఉద్యమం నిర్వహించడం తొలుత ఉద్యోగుల నుంచి విద్యార్థులు, మేధావులు, రాజకీయ నాయకులు ఉద్యమంలో కొనసాగారన్నారు. 2012 సకల జనుల సమ్మె ద్వారా మనం తెలంగాణ కోసం పోరాడి సాధించు కున్నామన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు రూ.5 వేలు పింఛన్, ఇల్లులేని వారికి ఇంటి స్థలం, సొంతిల్లు, ఆరోగ్యశ్రీ కార్డు, ఉచిత బస్‌పాస్, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ షరీఫ్, జావీద్ సతే, మహ్మద్ జానీపాషా, అమీర్ ఖాద్రీ, బాబు జానీ, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై కార్యకర్తలు పనిచేస్తే పార్టీ బలపడుతుంది

వైరా, జూన్30,ప్రభాతవార్త: కమ్యూనిస్టు కార్యకర్తలు, పార్టీ సభునయలు ప్రజా సమస్యలపై పనిచేస్తే కమ్యూనిస్టు పార్టీ బలోపేతం అవుతుందని, ప్రజా సంఘాల ద్వారా ప్రజా సంబంధాలను బలోపేతం కొరకు కార్యకర్తలు, సభ్యులు కృషి చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఎం వైరా మండల పార్టీ సభ్యుల శిక్షణా తరగతులు రెండో రోజు పార్టీ, ప్రజాసంఘాల నిర్మాణం అంశంపై భూక్యా వీరభద్రం బోధించారు. కమ్యూనిస్టుపార్టీల నాయకత్వంనా అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ప్రజాహక్కులు కాపాడబడ్డాయని, సమస్యలు పరిష్కారానికి కృషి జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు కొరకు ప్రజలందరిని సమీకరించి పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాసంఘాల నిర్మాణం ద్వారా విస్తృతంగా



ప్రజల్లోకి వెళ్లి పార్టీ బలోపేతానికి సభ్యులందరూ కృషి చేయాలని కోరారు. ఆర్ధిక విధానాలు-వాటి ప్రభావం అంశంపై పార్టీ నాయకులు మందా సైదులు బోధించారు. దేశంలో ఆర్ధిక అసమానతలు పెరిగిపోవడానికి పాలకులే కారణమని, ఆర్ధిక సంపద ప్రజాపరం అయితేనే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని,ఆర్ధిక అసమానతలు పోవాలంటే కమ్యూనిస్టులు బలపడాలని కోరారు. ఈరాజకీయ తరగతులకు ప్రిన్సిపాల్‌గా పార్టీ మండల కార్యదర్శి తోటనాగేశ్వరరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, మండలనాయకులు తూము సుధాకర్,వనమా చిన్న సత్యనారాయణ, షేక్ మజీద్, వెంకట్‌రెడ్డి, షేక్ షైనాబీ, జాన్‌బి, వెంకటనారాయణ, కిలారు శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్సీల ద్వారానే మీసేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలి

### సంఘం జిల్లా నాయకులు లింగయ్య



పెన్‌పహాడ్,30జూన్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో మీసేవా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుండగా, మీసేవా కేంద్రాలను ఇప్పటికే గత 15 సంవత్సరాలుగా గ్రామంలో కేంద్ర ప్రభుత్వ సర్వీసులను అందిస్తున్న సిఎస్సిల ద్వారానే ఏర్పాటు చేయాలని సిఎస్సిల సంఘం జిల్లా నాయకలు తాడూరు లింగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సిఎసిస ఈ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు కరోనా కాలంతోఆపటు ఇప్పటివరకు ఆయుష్మాన్ భారత్,పిఎం కిసాన్,పిఎం జెజెవై ,పిఎం జెవై,ఆరోగ్యశ్రీ లాంటి అవసరయ్యే కేంద్ర సర్వీసులను అందిస్తున్నామని,తమకే స్టేట్ సర్వీస్‌లు ప్రొవైడ్ చేసి మీసేవా కేంద్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాలో మొత్తం 300పైగా సిఎస్సి కేంద్రాలు ఉన్నాయని అద్దెకట్టలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ సర్వీసులు అందిస్తున్నామని ,జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడాల్సి వస్తుందని అన్నారు.సిఎస్సిలను గుర్తించి గ్రామంలోని మీ సేవ కేంద్రాలు అందిస్తే ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని ప్రతి గ్రామంలో సిఎస్సి సెంటర్లకే మీసేవ కేంద్రాలను అందించాలని కోరుతూ నేడు జిల్లా ,మండల స్థాయిలలో జిల్లా కలెక్టర్,మండల తహసీల్దార్‌కు వినతి పత్రాలు అందించన్నుట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న వీఎల్ఈలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా అమ్మ భగవాన్ కళ్యాణోత్సవం

ప్రభాతవార్త సూర్యాపేట: పట్టణంలోని గీతా మందిరంలో అమ్మ భగవాన్ కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా మంత్ర మూర్తి శంకరమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. బచ్చు అంబరీష, పద్మావతి, చల్లా నరసింహ దంపతులు కళ్యాణంలో కూర్చున్నారు. అమ్మ భవాని కళ్యాణోత్సవానికి వందమంది భక్తులకుపైగా పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్న వితరణ జరిగింది. ఈ కళ్యాణానికి మహోత్సవానికి లక్ష్మీప్రసాద్, ఉప్పలంచు కృష్ణ, రాచకొండ శ్రీనివాస్, వాసా పాండయ్య, వాసుదేవరావు, సత్యనారాయణ, రాచకొండ శ్రీదేవి, ఉప్పాలంచు హైమావతి, దండ సునంద, చిలివేరు లక్ష్మికాంతమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొని అమ్మవారి కృఫకు పాత్రులు అయ్యారు.



## పి.ఈ.టి గుడెల్లి నాగయ్య పదవీ విరమణ

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్30,ప్రభాతవార్త జిల్లాకేంద్రంలోని నైన్‌పోర్షన్ స్ట్రీట్‌లో నివాసం ఉంటున్న పిఈటి గుడెల్లి నాగయ్య పదవీ విరమణ పొందారు. ఈ మేరకు ఆయన బాల్య స్నేహితులు ఆదివారం నాగయ్య దంపతులను సన్మానించి మెమోంటోను అందజేశారు. అనంతరం హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీవిరమణ ఉద్యోగంలో ఒక భాగమే అన్నారు. మానవులు చేసే తప్పిదాలకు మానవులే అంతరించపోయే ప్రమాదం ఉందని తిరిగి మానవుడే స్వతగా ముందుకు వచ్చి మొక్కలు నాటాలన్నారు. గత వేసవిలో ఢిల్లీ లాంటి నగరాల్లో ఎండదెబ్బకు ఎంతమంది చనిపోయారో అందరికి తెలిసిందే అన్నారు. ఇలాంటి పరిస్థితులు రాబోయే భావితరాలకు రాకుండా ముందు జాగ్రత్తగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వీరస్వామి, బండ ఆశయ్య, ఉప్పలయ్య, కొమిరె ఉప్పలయ్య, వీరస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలి

మహబూబాబాద్,జూన్30,ప్రభాతవార్త




గిరిజనుల హక్కుల సాదనకై నేడు హైద్రాబాద్‌లోని గిరిజన సంక్షేమ భవన్‌లో తలపెట్టిన ధర్నాలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం గొడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్ కల్పించాలని, తండాలు, గూడెంల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. తదితర డిమాండ్‌ల పరిష్కార సాధనే లక్ష్యంగా నిర్వహిస్తున్న ధర్నాలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య బాలాజీ, జాటోతు వెంకన్న, దేవెందర్, ధరావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.





### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పంట పొలాలను ధ్వంసం చేస్తున్న పందులు



కారేపలి, జూన్ 30, ప్రభాతవార్త : సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో పంట పొలాలను ధ్వంసం చేస్తుండడంతో గ్రామస్తులు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో పందులను కాసేవారు సరైనా సంరక్షణ చేపట్టకపోవడంతో ప్రదాన వీధులతో పాటు పంట పొలాల్లో స్వైర విహారం చేస్తున్నాయి. వాస్తవానికి గ్రామానికి దూరంగా షెడ్ నిర్మాణాలు చేపట్టి పెట్టాల్సిన పందుల పెంపకం చేపట్టాల్సిన సదరు వ్యక్తులు వాటిని పాటించకుండా రహదారుల ప్రక్కన తిరుగుతుండడంతో పంటలకు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రబావం చూపుతుంది. పేరుపల్లి గ్రామ సమీపంలో ఓ రైతు నారుమడి తయారు చేసుకుంటే పందులు మట్టితోడి గుంటలు చేయడంతో ఆరైతు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇకపోతే పందులకు కుట్టిన దోమలతో ప్రజలకు బోధకాలు వచ్చేయ అవకాశం ఉన్నందున వీటి నియంత్రణకు గ్రామ పంచాయితీలు సరైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## చిరుజల్లులతో చిగురిస్తున్న రైతన్న ఆశలు



కారేపల్లి, జూన్ 30, ప్రభాతవార్త : కారేపల్లి మండల వ్యాప్తంగా గత 3 రోజులుగా చిరుజల్లులు కురుస్తుండడంతో రైతులు సాగు చేసిన పత్తి, మిర్చినారు, మొక్కజొన్న వంటి విత్తనాలు చిగురిస్తుండడంతో రైతన్నేలు వాటిని చూసి మురిసిపోతున్నారు. జూన్ మొదటి వారంలోనే ఒక ధపా కురిసిన వర్షానికి విత్తనాలు నాటిన రైతన్నలు వర్షం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ మధ్యలో ఒకసారి కురిసిన వర్షానికి రైతుల ఆశలకు ప్రాణం లేచి వచ్చినట్టు అయ్యింది. కాగా గత 3రోజులుగా కురుస్తున్న చిరుజల్లులకు ఇటీవల నాటిన విత్తనాలు మొలకెత్తాయి. దీంతో రైతన్నలు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తూ వరుణ దేవుడిని మనసారా ప్రార్ధిస్తున్నారు.

## టీం ఇండియాకు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు

కారేపల్లి, జూన్ 30, ప్రభాతవార్త : దక్షిణాప్రికాను ఓడించి టీ20 వరల్డ్ కప్‌ను గెలుచుకున్న భారత్ క్రికెట్ జట్టుకు కాంగ్రెస్ నాయకుడు పెద్దబోయిన ఉమాశంకర్ అభినందనలు తెలిపారు. కారేపల్లి మండలం తొడితలగూడెంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.... ప్రపంచ కప్పును గెలిచి, దేశం గర్వపడేలా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రవంసించారు. కీలకమైన దశలో బుమ్రా తెలివైన ఓవర్, సూర్యకుమార్ పట్టుకున్న అద్భుతమైన క్యాచ్, పాండ్యా పొదుపైన చివరి ఓవర్... ఇవే మ్యాచ్ గెలిపించిన టర్నింగ్ పాయింట్స్ అన్నారు. ఉద్వేగం... ఉత్కంఠం... ఉత్సాహం... చెవులకు వినిపించిన ఊపిరశబ్దం... పడిఓయాం అనుకున్న క్షణంలో పట్టుదలతో ఆడి ప్రపంచకప్ గెలుచుకున్న... మధురక్షణాలు... మరచిపోలేనివని జయహో... భారత్ అని, అధి క్యాచ్ కాదు... సాక్షుత్తు ప్రపంచకప్ అని, టీ20ప్రపంచకప్ గెలిచిన భారత్ భారతీయుల కలలు సాకారం చేసిన ఆటగాళ్ళు, ముందు ముందు మరిన్ని విజయశిఖరాలు అధిరోహించాలని ఉమాశంకర్ ఆకాంక్షించారు.

# కార్మిక చట్టాలను రద్దుకు పాల్పడుతున్న పాలకులపై పోరాడాలి

## ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు వెంకన్న

సత్తుపల్లి, జూన్ 30, (ప్రభాతవార్త):

ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పాలకులు పెట్టుబడిదారి వర్గాల ఒత్తిడిలకు తలొగ్గి రద్దు చేయడానికి చేస్తున్న విధానాలపట్ల కార్మిక వర్గం సంఘటితంగా పోరాడి హక్కులను కాపాడుకోవాలని

ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామంలో జరిగిన భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) సత్తుపల్లి ఏరియా ఐదవ మహాసభ ఏరియా నాయకులు అమర్లపూడి శరత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హాజరైన కార్మిక ప్రతినిధులు అమర వీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గాన్ని పెట్టుబడి దారి వర్గాలకు, పరిశ్రమల యాజమాన్యాలకు కట్టు బానిసలుగా మారి పోరాటాలు చేయడకుండా



ఆపేందుకు పాలకులు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. యాజమాన్యాల, వ్యాపారవర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా విధానాలను రూపొందిస్తున్నారని అన్నారు. పాలకులు ప్రభుత్వం రంగాన్ని గోరి కడుతున్నారని అన్నారు. పోరాడితే పోయేదేముంది ప్రాణాలు తప్ప అన్న కారల్ మార్క్స్ సిద్ధాంతాన్ని కార్మిక వర్గం చైతన్యవంతంగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మోదీ అధికారంలోకి వచ్చాక ప్రైవేటు రంగానికి అధికారాలు ఇచ్చి ప్రభుత్వ ఆస్తులను దోచి పెడుతున్నారని , షేర్ మార్కెట్ కుంభ కోణం నీట్ పరీక్ష పేపర్ల కుంభ కోణం అవినీతి మంత్రులను ప్రోత్స హించటమే మోడీ దినచర్యగా పెట్టుకున్నాదని అన్నారు. వికసిత భారత్ 80 శాతం రేషన్ బియ్యం తింటున్న ప్రజలను అ భివృద్ధి చెందిన వారిగా చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.

ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు పుల్లయ్య మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం నుండి గానీ, యాజమాన్యాల నుండి గాని ప్రమాదం పొంచి ఉందని, కార్మికుల యొక్క రక్త మాంసాలను కరిగించి ధనరాశులను పోగేసి ఇస్తుంటే కార్మికులను ఏ మాత్రం కూడా లెక్కచేయకుండా దోపిడి చేయడం పెట్టుబడిదారి సమాజం యొక్క లక్షణంగా కొనసాగుతుందన్నారు. కార్మికవర్గం సంఘటితంగా పోరాడి హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సత్తుపల్లి ఏరియా కమిటిని ఎన్నిక నిర్వహించడం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా ధరావత్ కృష్ణ, అమర్లపూడి కృష్ణ, అమర్లపూడి శరత్, ఉపాధ్యక్షులుగా చింతం కృష్ణ, సూరిబాబు, సహాయ కార్యదర్శిగా బొద్దా వెంకటేశ్వరరావు, కోశాధికారిగా రాముతోపాటు ఐదుగురితో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం ఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు నాగిరెడ్డి, రుద్రాక్షపల్లి గ్రామ కార్యదర్శి దుర్గ, రెడ్డి వెంకటేష్ హమాలీ సంఘం నాయకులు ధరావత్ వెంకటేశ్వరరావు, శ్రీను, గరిక వెంకటేశ్వరరావు, రాజా పాల్గొన్నారు..

## దుర్గారావుకు ఘన నివాళులు అర్పించిన మువ్వా



సత్తుపల్లి, జూన్ 30, (ప్రభాతవార్త):

ఎన్టీఆర్ జిల్లా, కొండూరు గ్రామంలో గుండిపూడి దుర్గారావు దశదిన కార్యక్రమాన్ని నిర్వహించగా, అట్టి కార్యక్రమానికి విజయ్‌బాబు హాజరై దుర్గారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఉడతనేని అప్పారావు, మన్నేని రాంబాబు, కొత్తూరు కోటేశ్వరరావు, దొడ్డా అమ్ములు, మానస నాని, ధరావత్ నాగరాజు,కాల్నేని సాయిరాం, నాగేందర్, రెడ్డి భాస్కర్, మండల నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

*దుర్గారావు దశదిన కార్యక్రమానికి డా. మట్టా :*

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ ఆదివారం గుండేపూడి దుర్గారావు దశ కర్మక్రమానికి హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు గాంధీని పరామర్శించి దుర్గారావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు నివాళ్లు అర్పించిన వారిలో దొడ్డా శ్రీనివాస్, గాదె చెన్నారావు, ఇమ్మడి ప్రసాద్ తదితరులున్నారు.

## డిగ్రీ ప్రవేశాల 3వ దశ రిజిస్ట్రేషన్లకు ఈనెల 2న ఆఖరు గడువు

సత్తుపల్లి, జూన్ 30, (ప్రభాతవార్త):

డిగ్రీ కళాశాలలో ప్రవేశం కొరకు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మూడవ దశ దోస్త్ రిజిస్ట్రేషన్లకు జూలై 2-7-2024 ఆఖరు గడువు తేదీ అని వివిధ కోర్సులకు వెబ్ ఆప్షన్ 3-7-2024 ఇవ్వవచ్చని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమార్ మరియు దోస్త్ కోఆర్డినేటర్ పి. శ్రీనివాస్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ప్రవేశ ఫీ రూ. 400, జూలై 6వ తేదీన మూడవ దశ సీట్లు కేటాయింపు జరుగుతుందని, ఆధార్ అనుసంధానం చేసిన స్మార్ట్‌ఫోన్ ఉంటే దానితో నేరుగా దోస్త్ వెబ్‌సైట్లో సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

టి-యాప్ పోలియో, మొబైల్ యాప్, మీసేవా ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు నేరుగా జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. ఇటీవల ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన వారు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. రిజిస్ట్రేషన్‌కు కావాల్సినవి టెన్త్ మెమో, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ చేసినటువంటి మొబైల్ నెంబర్, కుల ధృవీకరణ మరియు ఆదాయ సర్టిఫికెట్లు, 6వ తరగతి నుండి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, టీసీ, పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు ఉండాలని తెలిపారు. వివరాలకు 9290081785,9963329249, 9440476739 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ డా. విజయ్ కుమార్ కోరారు.

## నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ




తల్లాడ, జూన్ 30, (ప్రభాతవార్త

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిట్టపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ తుమ్మలపల్లి రామ సీత జీవనోపాధి కొరకు జవ్వాజి నగేష్, మిట్టపల్లి నరసింహారావు సంయుక్తంగా స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరి కర్నాటి లక్ష్మారెడ్డి, క్యాబినెట్ డిసి మిట్టపల్లి నరసింహారావు, ఆంజనేయులు, ఎలక్ట్ సెక్రటరి కటికి వెంకటేశ్వరరావు, ఎలెక్ట్ ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, రాయల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా - సొసైటి చైర్మన్ తూము వీరభద్రరావు



తల్లాడ, జూన్ 30, (ప్రభాతవార్త

కుంట స్థలం నుండి పది ఎకరాల్లోపు వారికి రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వాలని గంగదేవిపాడు సొసైటి పాలకవర్గం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆదివారం సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం రైతు భరోసా ఎన్ని ఎకరాల వరకు ఇస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని గ్రామ సభ ద్వారా తెలపాలని కోరిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎక్కువ మంది రైతులు పది ఎకరాల్లోపు వారికి రైతు భరోసా ఇచ్చి, ఎరువుల ధరలు తగ్గించాలని కోరారు. 50 ఎకరాలు, 100 ఎకరాలు ఉన్న వారికి ఇస్తే ప్రయోజనం ఉండదని, రెండు మూడు ఎకరాలు భూమి ఉన్న వారిలో కొంత మందికి పట్టాదార్ పాస్‌పుస్తకాలే లేవని తెలిపారు. సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందని, సభలో సభ్యులు, డైరెక్టర్లు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఎస్. రాకేష్, డైరెక్టర్లు అనుమోలు బుద్దిసాగర్, తొండపు వీరాంజనేయులు, పొనుగుమాటి రమేష్‌బాబు, గుగులోతు లక్ష్మీదేవి, ఎఈఓలు త్రివేణి, నరేష్ పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## నూతన రెస్టారెంట్ ప్రారంభం



కల్లూరు, జూన్ 30, (ప్రభాతవార్త

కల్లూరు పట్టణంలో మహేష్ వంశీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నక్షత్ర డిలైట్ ఫుడ్ ఫ్యామిలీ ఫ్లస్ నూతన రెస్టారెంట్‌ను ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయిను నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు, యాసా శ్రీకాంత్, సారాబు వెంకటేశ్వరరావు, బంగారు వెంకటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుంటే కేసులు నమోదు- ఎస్సై ఎస్‌కె. షాకీర్

కల్లూరు, జూన్ 30, (ప్రభాతవార్త

తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా నడిపినట్లయితే వారిపై కేసులు నమోదు చేయబడుతాయని ఎస్సై షాకీర్ తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే ఐపిసి సెక్షన్ 420 క్రింద కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగ తనాలు చేసే నిందితులు పోలీస్‌ల నుండి, సిసి కెమెరాల నుండి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్‌లను తొలగిస్తున్నార న్నారు. చోరీ చేసిన వాహనాలతోనే ఎక్కువ నేరాలు చేస్తున్నారని పేర్కొన్నారు. దొంగలించిన వాహనాలకు నకిలీ పత్రాలు సృష్టించి తక్కువ ధరలకు విక్రయిస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఎవరైనా వ్యక్తులు వాహనాలు కొనుగోలు, అమ్మకాలు చేసినట్లయితే ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని లేదంటే ఏదైనా నేరాలలో మీ వాహనాలు ఉన్నట్లు గుర్తిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్‌ను వంచినా, ముసుగు వేసినా, పూర్తిగా లేకుండా చేసిన వారిని గుర్తించి వారి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. ప్రస్తుతం నంబర్ లేకుండా పట్టుబడిన వాహనాలకు సంబంధించిన పత్రాలు, చాయిస్ సెంటర్లు తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిలో యువతే ఎక్కు వగా ఉన్నారని, ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తం చేయాలని కోరారు. మైనర్లు వాహనాలు నడిపినా, ర్యాష్ డ్రైవింగ్‌తో పట్టుబడినా కఠినమైన చర్యలుంటాయని ఎస్సై షాకీర్ తెలిపారు.

## సిమెంట్ బల్లలు వితరణ




తల్లాడ, జూన్ 30, (ప్రభాతవార్త

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం లైనిస్టిక్ సంవత్సరం 2023-2024లో సిమెంట్ బల్లలు వితరణ చేశారు. బస్టాండ్ ఎదురుగా, హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా, నారాయణపురం రామాలయం దగ్గర, జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఈ సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరి కర్నాటి లక్ష్మారెడ్డి, డిసి పుల్లబాల వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు రాయల గోవిందరావు, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోర్‌బంజారా జాతీయ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

గార్ల, జూన్30 (ప్రభాతవార్త):



హైదరాబాద్ రవీంద్రభారతీలో నిర్వహించే గోర్ బంజారా జాతీయ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు గంగావత్ అశోక్‌నాయక్ పిలుపునిచ్చారు. మండల పరిధి చిన్నకిష్టాపురం గ్రామంలో ఎల్‌హెచ్‌పిఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల పరిధి నుండి అధికసంఖ్యలో గోర్‌బంజారా జాతీయ ఆత్మయ సమ్మేళనంలో పాల్గొని జయప్రదంచేయాలని కోరారు. భూక్య అర్జున్‌నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు గంగావత్ కృష్ణ, మాళోత్ వెంకటేష్, భూక్య పవన్‌కుమార్, భూక్య ఉదయ్, కిరణ్, భూక్య రమేష్, గంగావత్ మహేష్, కిరణ్‌నాయక్, తదితరులున్నారు.

## ఆదివాసుల తిరుగుబాటును స్మరించుకుందాం

గార్ల, జూన్30 (ప్రభాతవార్త):




బ్రిటీష్ వలసవాదానికి వ్యతిరేకంగా జరిగిన భారత స్వాతంత్య్ర పోరాటంలో జూన్30ను ఆదివాసులు హక్కుల కోసం తిరుగుబాటు చేసిన రోజును స్మరించుకోవాలని ఆల్‌ఇండియా ట్రైబల్ ఫోరం(ఏఐటిఎఫ్) రాష్ట్ర నాయకులు గుగులోత్ సక్రు అన్నారు. ఆదివాసుల తిరుగుబాటు రోజును స్మరించుకుంటు ఆదివారం చిన్నకిష్టాపురం కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మనభూములు మన అడవులు సహజవనరుల రక్షణకై ఐక్యం కావాలిసిన సమయం ఆసన్నమైందని, సంతూలాల్ ఆదివాసుల చారిత్రాత్మక తిరుగుబాటును ఆపోరాటంలో అమరులైన సిద్దుకాను లాంటి అనేకమంది ఆదివాసి అమరుల త్యాగాలను స్మరించుకోవాలని సూచించారు. సామాజిక, ఆర్థిక పరిస్థితులపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మనభాష సంస్కృతి రాజ్యాంగ హక్కుల రక్షణకై పోరాడాదమని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రవి, పాపయ్య, సుశీల, కళమ్మ, రాధమ్మ, పావమ్మ, తదితరులున్నారు.

## అతిథి అద్యాపక పోస్టులకు ధరఖాస్తులు చేసుకోవాలి

గార్ల, జూన్30 (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈవిద్యాసంవత్సరంలో కామర్స్ 1, తెలుగు1, కంప్యూటర్1 పోస్టుల భర్తీకి అర్హులు, అర్హత కలిగిన అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నరసమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కామర్స్, తెలుగు, కంప్యూటర్ సంబంధిత సబ్జెక్టులలో మాస్టర్ డిగ్రీలో జనరల్, బిసి కెటగిరి అభ్యర్థులు 55శాతం మార్కులు, ఎస్సి, ఎస్టి అభ్యర్థులు 50శాతం మార్కులు కలిగి ఉండాలని, పిహెచ్‌డి, నెట్, స్లెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని, బోధానానుభవం ఉన్నవారు సర్వీస్ సర్టిఫికెట్ ధరఖాస్తులకు జతచేయాలని పేర్కొన్నారు. కమీషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు వేతనాలు ఇవ్వబడునని, ఆసక్తి ఉన్నవారు జీరాక్సులు జతచేసి జులై3 సాయంత్రం 4గం.ల లోపు ధరఖాస్తులను గార్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందజేయాలని, జులై4న ఉదయం 10గం.లకు మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించబడునని ఆమె పేర్కొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటిని రాష్ట్ర కార్యదర్శి నడికూడ మండల ఇంచార్జ్ ఏకు శంకర్ ప్రకటించారు.గ్రామ అధ్యక్షుడిగా కంటాత్మకూర్ భాస్కర్ మాదిగ,అధికార ప్రతినిధిగా కంటాత్మకూర్ అనిల్,ఉపాధ్యక్షుడుగా మంతపురి బాబు,ప్రధానకార్యదర్శిగా కన్నూరు అన్వేష్ మాదిగ,ప్రచార కార్యదర్శి చెరిపల్లి సుధాకర్ మాదిగ.గౌరవ సలహాదారు కుమ్మరి నరేష్ మాదిగ మరియు మిగతా సభ్యులను ఎన్నుకున్నట్టు తెలిపారు.

# కామేపల్లిలో చిరుజల్లులతో చిగురిస్తున్న అన్నదాతల ఆశలు



కామేపల్లి, జూన్ 30 (ప్రభాతవార్త):

కామేపల్లి మండల వ్యాప్తంగా గత 2రోజులుగా చిరుజల్లులతో కూడిన వర్షం కురుస్తుంది. చిరుజల్లులతో రైతులు ఖరీఫ్ తొలకరిలో సాగుచేసిన పత్తి, మిర్చి, వరినారు చిగురుస్తుండటంతో రైతన్నలు మురిసిపోతు న్నారు. జూన్ మొదటి వారంలోనే విత్తనాలు విత్తుకున్న రైతులు వర్షాల కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే 2రోజులుగా భారీ వర్షం కాకుండా చిరుజల్లులు పడుతుండడంతో రైతులు విత్తుకున్న విత్తనాలు మొలకెత్తాయి.

## రైతు భరోసా అభిప్రాయాల సేకరణ



దుగ్గొండి, జూన్ 30, (ప్రభాతవార్త)

మండలంలోని మందపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జేడీఏ ఉషాదయాల్ మాట్లాడుతూ రైతు భరోసా అభిప్రాయ సేకరణ రైతుల నుండి సమాచారం సేకరించారు. మీరు చెప్పిన సమాదానంను ప్రభుత్వానికి మినిట్స్ పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారి సారంగం, వైస్ చైర్మన్ సింగతి కార్తిక్, డైరెక్టర్లు సద్ది ఐలిరెడ్డి, మల్లారెడ్డి, మొగిళి, రజిత, జ్యోతి, సాయికుమార్, రాజు, రాణి, సీవో రాజు, సిబ్బంది రంగు వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



దుగ్గొండి, జూన్ 30, (ప్రభాతవార్త)

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన బండారి లక్ష్మణ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. మృతుడి కుటుంబానికి భార్య కవిత, కుమార్తెలు సాహిత్య, సహస్ర, కుమారుడు సాత్విక్, గిర్నిబావి చైతన్య హైస్కూల్ విద్యార్థులు 2000-2001 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 63మంది స్నేహితులు కలిసి చేయి చేయి కలిపి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసి బ్యాంకులో పిల్లల పేరుపై ఫిక్స్‌డు డిపాజిట్ చేసి బాండ్‌ను అందజేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దుగ్గొండి, జూన్ 30, (ప్రభాతవార్త)

మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కారోబార్ ముస్కు రాజు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపుల సిబ్బంది డ్రైనేజీ కాల్వలలో రోడ్లపై ఉన్న నీరు నిల్వ ఉన్న చోట బురదగా ఉన్న చోట బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రవి, పోశాలు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో కొత్తపల్లి కృష్ణారావుకు పురస్కారం



కామేపల్లి, జూన్ 30 (ప్రభాతవార్త):

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మాసిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి కృష్ణారావుకు జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో పురస్కారం ను ప్రదానం చేశారు. సూర్యాపేటలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనంలో తెలుగు... తెలుగు వాడి గుండె చప్పుడు " అన్న కవితకు పురస్కారం ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్, ప్రముఖ కవి, విశ్రాంతి అధ్యాపకులు, తెలంగాణ సాహితి, కేంద్ర సాహిత్య అకాడమీ సలహాదారులు నాళేశ్వరం శంకరం చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శాలువాతో కొత్తపల్లి కృష్ణారావును ఘనంగా సన్మానించారు.

## లక్ష్మీ ప్రసన్నను ఆశీర్వదించిన లూసీ



కామేపల్లి, జూన్ 30 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ వెంకటలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన వరికల్లు ఉపేంద ర్ ఉమా దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రసన్న ఓణీల ఫంక్షన్‌కు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు పండితాపురం పశువుల సంత వేలం

కామేపల్లి, జూన్ 30 (ప్రభాతవార్త):



కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీ కృష్ణప్రసాద్ పశువుల వారాంతపు సంత బహిరంగ వేలం పాటను సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో, ఆ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ జి.రవీందర్, పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూ ఆదివారం తెలిపారు. సంత ఆవరణలో ఉదయం 11గంటలకు వేలం మొదలవు తుందని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 31వరకు కాలపరిమితితో నిర్వహించే వేలంలో పీసా చట్టం ప్రకారం గ్రామ పంచాయితీ పరిధిలోని ఎస్టీలు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. కాగా మద్దతు ధర ఎక్కువగా ఉందని ఇప్పటికే సంత వేలం పాట మూడు సార్లు వాయిదా పడిన విషయం పాఠకులకు విధితమే.

# వైద్యంలో మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా ఖమ్మం

**స్తంభాద్రి నూతన హాస్పిటల్‌ను ప్రారంభించిన**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల**



**ఖమ్మం, జూన్ 30, ప్రభాతవార్త:**

అత్యాధునిక సాంకేతికత, అత్యుత్తమ నిపుణుల వైద్య బృందంతో ప్రజానీకానికి నాణ్యతతో కూడిన మెరుగైన వైద్యసేవలు అందించేందుకు స్తంబాద్రి హాస్పిటల్‌ను నెలకొల్పడం జరిగింది. ఈ హాస్పిటల్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఖమ్మంలోని నెహ్రూనగర్‌లో నూతనంగా నిర్మించిన స్తంబాద్రి హాస్పిటల్‌ను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం ఉమ్మడి జిల్లాలతోపాటుగా సమీప జిల్లాలో సమీప సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు వైద్యసేవలు పొందేందుకు ఖమ్మం జిల్లా కేంద్రానికి వస్తున్న నేపధ్యంలో సామాన్య మద్యతరగతి ప్రజానీకానికి అత్యాధునిక సౌకర్యాలతో మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా స్తంబాద్రి యాజమాన్యం అడ్వాన్స్ వైద్యంను అందుబాటులోకి తీసుకురావడం సంతోషా దాయకమని వారన్నారు. హాస్పిటల్‌లో ఒకే చోట దశాబ్దకాలం అనుభవం కలిగిన ఐదు రకాల ప్రత్యేక(స్పెషలైజేషన్) వైద్య బృందంచే సేవలు కలిగి ఉండటం హర్షదాయకమని అన్నారు. ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందిస్తూనే నిరుపేదలకు రాయితీ విధానాన్ని అందిస్తూ వారి మన్ననలను పొందాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్తంబాద్రి హాస్పిటల్ వైద్య బృందం న్యూరోసర్జన్ డాక్టర్ గట్టినేని సురేష్, ఆర్థో డాక్టర్ డాక్టర్ మేదరమెట్ల అనిల్‌కుమార్, యురాలజిస్టు డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర, కార్డియాలజిస్టు డాక్టర్ పేర్లహర్షతే, ఎండి జనరల్ మెడిసిన్ డాక్డర్ డొగిపర్తి కృష్ణ సుమంత్‌లు మాట్లాడుతూ సువిశాలమైన స్థలంలో అరవై వేల చదరపు అడుగుల స్థలంలో 130 పడకల సౌకర్యంతో ఐదుగురు స్పెషలిస్టుల డాక్టర్ల వైద్య సేవలతో స్తంబాద్రి హాస్పిటల్‌ను నెలకొల్పడం తమ అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సిపిఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు, ఎంఎల్‌సి తాతామధు, నాయకులు నున్నానాగేశ్వరరావు, భాగం హేమంతరావు, పొతినేని సుదర్శన్, గల్లా సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ బిజె క్లెమెంట్, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చుల వివరాలు తక్షణమే తెలియజేయండి

**అభ్యర్థులు తుది అకౌంట్స్‌ను అందజేయండి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేస్ వి.పాటిల్**




**ఖమ్మం, జూన్ 30,ప్రభాతవార్త:**

ఇటీవలి పార్లమెంట్ సాధారణ ఎన్నికలు 2024లో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోటీ చేసిన అభ్యర్థులు తుది అకౌంట్స్ ను వ్యయ పరిశీలకులకు అందజేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంట్ సాధారణ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర్ నంద్ మిశ్రాలతో కలిసి ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో చివరి అడుగు ఉందని, ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి వ్యయ ఖర్చుకు సంబంధించి తుది అకౌంట్స్ ను వ్యయ పరిశీలకులకు సమర్పించాల్సి ఉందన్నారు. అభ్యర్థి వ్యయ ఖర్చుకు సంబంధించి రికన్‌సైల్ చేసి, దృవీకరణకు గాను వ్యయ పరిశీలకులు జిల్లాకు వచ్చారని, వ్యయానికి సంబందించి అన్ని దృవీకరణలు, నివేదికలను వెంటనే సమర్పించాలన్నారు. పార్ట్ 1నుండి పార్ట్3 సమర్పించాలన్నారు. అఫిడవిట్ 20వేలకు మించకుండా జరిగిన నగదు లావాదేవిలు, బ్యాంకు ఖాతా నివేదిక



సమర్పించాలన్నారు. అందరు అభ్యర్థులు అకౌంట్స్ పరిశీలన పూర్తి చేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ బిడిఆర్డీవో సన్యాసయ్య, డిసిఓ ఖుర్షిద్, ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గ పోటీ అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ నోట్లు ముద్రించడం లేదు

**-పోలీసుల ఆరోపణలో నిజం లేదు**

**-మావోయిస్టు సౌత్ బస్తర్ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత**

**చర్ల ప్రభాతవార్త:**

మావోయిస్టులు నకిలీ నోట్లు ముద్రిస్తున్నారనే దాంట్లో ఎటువంటి నిజం లేదని సౌత్ బస్తర్ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత ఆదివారం పత్రికలకు లేఖ విడుదల చేసారు. ఈనెల 23న టేకల్ గూడ ఎదురుకాల్పుల్లో ఐదుగురు జవాన్లు మృతి చెందగా మరో పదిహేను మంది జవాన్లకు గాయాలయ్యాయని, కానీ ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులు తప్పుడు సమాచారం ప్రజలకు చేరవేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి హోం మంత్రి విజయ్ శర్మలే ఈ ఘటనకు బాధ్యత వహించాలని అన్నారు. జవాన్ల కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు సమత పేరిట పత్రికలకు విడుదలైన లేఖలో పేర్కొన్నారు.









# బొగ్గు బ్లాకుల వేలంపై ఐదు నుంచి ఆందోళనలు

**ప్రత్యామ్నాయ శక్తిగా సిపిఐ ఎదిగేలా కృషి చేస్తాం**

**తెలంగాణ ప్రజల్లో కమ్యూనిస్టు భావజాలం ఉంది**

**మీడియా సమావేశంలో కూనంనేని**

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

బొగ్గుగనుల వేలాన్ని అడ్డుకుంటామని ఇందుకోసం సిపిఐ ఆధ్వర్యంలో 5వ తేది నుండి ఆందోళనలు చేయనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. తెలంగాణలో రాజకీయ ప్రత్యామ్నయ శక్తిగా ఎదిగేందుకు సిపిఐ ముందుకు సాగుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల్లో కమ్యూనిస్టు భావజాలం దాగి ఉందన్నారు. ఈ రాష్ట్రంలో బిజేపికి అవకాశం దక్కదన్నారు. నిర్మాణం లేకుండా సెంటిమెంట్‌పై ఆధారపడిన బిఆర్ఎస్ అధికారంలో లేకుండా బతకడం కష్టమని సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ లేదా ఇతర రాజకీయ పక్షాలకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు సిపిఐకి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర సమితి సమావేశ నిర్ణయాలను అదివారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి 10జిల్లాలోనూ కమ్యూనిస్టు పార్టీకి నిర్మాణం ఉందని దానిని మరింత విస్తృత పరిస్తే ప్రత్యామ్నయ శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. పార్టీ విస్తృతికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. పొత్తులు అనివార్యమవుతున్నాయని కాని ఇదే సమయంలో ఇతరులపై ఆధారపడే అవసరం లేకుండా భవిష్యత్తు కార్యచరణను రూపొందిస్తున్నామని కూనంనేని తెలిపారు. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే, కమ్యూనిస్టుల బలంగా ఉన్న చోట కాంగ్రెస్ భారీ మెజార్టీతో విజయం సాధించిందని కమ్యూనిస్టులు బలమీనంగా ఉన్న చోట బిజేపి గెలిచిందన్నారు. కాంగ్రెస్ సైతం ఈ వాస్తవాన్ని గుర్తించాలని పలుకుబడి కలిగి ప్రజల్లో సానుకూల భావనతో ఉన్న కమ్యూనిస్టులను గుర్తించాలని డిఎంకె మాదిరి, మిత్ర పక్షాలకు కూడా సరైన అవకాశాలు కల్పించాలని కూనంనేని సూచించారు.

**– కమ్యూనిస్టుల కార్యక్రమాల వల్లనే –**

కమ్యూనిస్టుల బిజేపి వ్యతిరేక ప్రచారం నిర్వహించడం వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో బిజేపి బలం గణనీయంగా తగ్గిందని సాంబశివరావు తెలిపారు. బిజేపి మతోన్మాద ప్రచారాన్ని తిప్పికొడుతూ దేశ వ్యాప్తంగా ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించడం జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంశాల వారీగా మద్దతునిస్తూనే ప్రజాసమస్యలు ముఖ్యంగా సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం రైతులు, కూలీలు, మద్య తరగతి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడతామన్నారు.

**– బిజేపి, బీఆర్ఎస్ దొందు దొందే –**

బొగ్గు బ్లాకుల విషయంలో బిజేపి, బీఆర్ఎస్‌ది ఒక్కటే వైఖరి అని బిజేపి, ఎంఎండిఆర్ చట్టాన్ని తీసుకు వస్తుంటే బిఆర్ఎస్ మద్దతునిచ్చిందని సాంబశివరావు తెలిపారు. బొగ్గు బ్లాకుల వేలం రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మొదలైందని కోయగూడెం అరవిందో కంపెనీకి, మరో చోట అవంతి కంపెనీకి కట్టబెట్టి ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఆయన విమర్శించారు. బొగ్గు బావుల విషయంలో బిజేపికి చెందిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అబద్దాలు చెప్పడంలో మోడీనే మించిపోయారన్నారు. ఇతర రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలకు బొగ్గు ఉత్పత్తిని అప్పగించినప్పుడు తెలంగాణలో ఎందుకు ఇవ్వరని ఆయన ప్రశ్నించారు. చట్ట విరుద్దమైన బొగ్గు బ్లాకుల వేలాన్ని అడ్డుకుంటామన్నారు. వేలాన్ని నిరూపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 5 నుంచి ఆందోళనలు చేస్తామని సాంబశివరావు పేర్కొన్నారు. జూలై 5న కలెక్టరేట్లను దిగ్బందిస్తామని సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ఆందోళనలు చేస్తామని, వేలాన్ని ఉపసంహరించుకునేంత వరకు తమ ఆందోళన కొనసాగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు ఒకటిన కలెక్టరేట్లను ముట్టడించాలని సిపిఐ నిర్ణయించిందన్నారు. సమావేశంలో తీసుకున్న కార్యచరణను అమలు చేస్తూ హన్మకొండలో పార్టీ నిర్మాణ కౌన్సిల్ నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మీడియా సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకటరెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, పర్ష పద్మ, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, బాల మల్లేష్, బాల నర్సింహా, కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.